ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఉదయం *1

సంపుటి 11 : సంచిక 127 * సికిందరాబాద్ 8—2—1971 సోమవారం * 6 పేజీలు : 13 పైసలు

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

ఖర్చుచేయునపుడు పొదుపు చేయండి
$6\frac{1}{4}\%$
తగ్గింపు విక్రయం
ఇచ్చట ఇంకా కొనసాగుచున్నది
తేజూమల్స్
టెక్స్‌టైల్ ఎంపోరియం
యం. జి. రోడ్ సికింద్రాబాద్ ఫోన్: 77620

112293

చంద్రమండలం నుండి అమెరికన్ వ్యోమగాముల తిరుగు ప్రయాణం

లక్ష్యాలు నెరవేరకున్నా అపోలో యాత్ర విజయవంతమైనదని శాస్త్రజ్ఞుల ప్రకటన

స్పేస్ సెంటర్, ఫిబ్రవరి 7 (రాయిటర్)

వ్యోమగాములు చంద్రమండల యాత్ర ముగించుకొని నేడు భూమి దిశగా తిరుగు ప్రయాణం ప్రారంభించారు.

చంద్రోపరితలంపై నడకను ముగించి పరిశోధన కోసం శిలలను సేకరించిమాతృ నౌకలో ప్రవేశించిన షెపర్డ్, మిచ్చెల్‌తో పాటు రూసా కూడా విశ్రాంతి తీసుకున్నారు

తిరుగు ప్రయాణం ప్రారంభించిన అపోలో-14 నేడు భూమిదిశగా దూసుకొని బయలు దేరింది.

వ్యోమనౌక ప్రధాన యంత్రంలోని రాకెట్‌ను పేల్చడంద్వారా చంద్రకక్ష్య నుండి బయటపడి నాలుగురోజుల కిలో మీటర్లదూరం భూమిదిశగా ప్రయాణాన్ని వ్యోమనౌక ప్రారంభించినది.

గంటకు 3876 కిలోమీటర్ల వేగంతో పయనిస్తున్న అపోలో-14 భారత కాలమానం ప్రకారం నేటిరాత్రి 10—45 గంటలకు భూమికి 3,80 919 కిలోమీటర్ల దూరంలోఉన్నది.

ఈనౌక మంగళవారంనాడు పసిఫిక్ మహాసముద్రంలో దిగుతుంది.

ఈరాకెట్‌ను పేల్చిన తర్వాత "ఒకే రాకెట్‌ను క్రమంగా పేల్చగలిగాము మేము తిరుగు ప్రయాణాన్ని ప్రారంభించాము" అని మిచెల్ కంట్రోలురూమ్‌కు తెలియజేసారు.

అంతకుముందేచెడిపోయిఉన్న సమాచార సేకరణ కెమెరాతోఫోటోలుతీయవలసిందని కంట్రోలురూమ్ అధికారులు ఆదేశించడంతో షెపర్డ్ చిత్రాలను కనబరిచారు.

"మేము విశ్రాంతి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. మీరు నిజంగా ఈ ఫోటోలపట్ల ఆసక్తితో ఉన్నారా" అని ఆయన ప్రశ్నించారు.

అయితే ఆ కెమెరా ఇదివరకే చెడిపోయినదనీ దానితో ఇప్పుడు ఫోటోలు తీయడం సాధ్యంకాదనీ రూసా వివరించారు

"సరి సుందిరి: మీకేమైనా ఇతరత్రా అభిప్రాయం కల్గించినవక్షంలో మేము ఈ విషయాన్ని పూర్తిగా మర్చిపోతాము" అని వ్యోమగాములకు అధికారులు సమాధానం చెప్పారు.

మీరు తరువాత కార్యక్రమాన్ని మొదలు పెట్టవచ్చుననికూడా అధికారులు తెలియజేసారు.

ఆ తరువాత దాదాపు 45 నిమిషాల పాటు అపోలోనౌక నుండి ఎటూ సమాచారం అందలేదు ఈలోగా కంట్రోలు రూమ్‌నుండి పదునార్లు ప్రయత్నాలు చేసారు

వారు నిద్రపోతూ ఉండవచ్చునని అధికారులు భావించారు. ఆ విషయాన్నే ఆ తర్వాత వారితో సంభాషణ జరిపినప్పుడు కంట్రోలురూమ్ తెలియజేసింది

"మేము నిద్రపోవడానికి ప్రయత్నిస్తున్నాము అయితే అందుకు స్థలందొరకడం లేదు" అని రూసా సమాధానం చెప్పారు

"మేము కదలలేకుండా ఉన్నాము ఇక్కడ ఉన్న వస్తువులను ఒక పద్ధతిలో అమర్చడానికై కదిలే ప్రయత్నం చేస్తున్నాం" అని అయన చెప్పారు.

షెపర్డ్, మిచ్చెల్ తమ రోజుకు తర్యాయాల చంద్రోపరితల విహారంలో సమీకరించి తెచ్చిన చంద్రశిలలు, మట్టి, ధూళి మట్టులతో కమాండ్ నౌక నిండిపోయిన కారణంగా బాటి శబ్దం పక్కనైపోయింది

శబ్ద ఆకృతిగల గోతి అంచును చేరుకునే ప్రయత్నాన్ని పూర్తి చేసుకొనే సమయం వారికి లేకపోయినప్పటికీ ఈ వ్యోమగాముల బహుదూరమైన ఈ యాత్రను విజయవంతంగా నిర్వహించారని భూగర్భ శాస్త్రవేత్తలు తెలియజేసారు.

వ్యోమగాములు నిన్న రాత్రి విశ్రాంతి తీసుకోవడానికి సిద్ధమవుతున్న సమయంలో వారి ప్రధాన అధికారి శ్రీ డొనాల్ వారిని అభినందించారు.

"గత రెండు రోజులుగా సాగిస్తున్న కార్యక్రమం అద్భుతమైనది. మేము మీ పనిని అభినందిస్తున్నాము అని డొనాల్ వారికి తెలియజేసారు

చంద్రకక్ష్యలోనుండి నౌక నక్షత్రకమంగా బయటపడినదనీ ఈ రాత్రికి పెద్దగా తీసుకోవలసిన చర్యలేవీలేవనీ కూడా వారికి తెలియజేసారు.

అర్ధాంతర ఎన్నికలు

రాష్ట్రంలోని 41 లోకసభ స్థానాలనుండి 200 మంది అభ్యర్థులు నేడు సాయంత్రం వరకు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారికంగా తెలిసినది

రేపు నామినేషన్లు దాఖలు చేయడానికి తేదీగడువు.

వీరిలో చాలామంది ఇండిపెండెంటు అభ్యర్థులు డమ్మీలు కూడా ఉన్నారు.

* * *

కేరళలోని బదాగర్ నియోజకవర్గం నుండి శ్రీ కె.పి. ఉన్నికృష్ణన్ అభ్యర్థిత్వాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ఆమోదించినదని కె.పి.సి. (అధికార) అధ్యక్షుడు శ్రీ విశ్వనాథన్ చెప్పారు

మొదట శ్రీమతి లీలా దామోదరమీనన్ పేరును టి.పి.సి. ఆమోదించగా అధికార కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు శ్రీ ఉన్నికృష్ణన్ పేరును సూచించినది

పాలక్కాట్‌నుండి ఇంతకు పెంకెంటు అభ్యర్థి శ్రీ టి.సి. గోవిందన్‌ను అధికార కాంగ్రెస్ బలపరుస్తుందని శ్రీ విశ్వనాథన్ అన్నారు.

* * *

త్రివేంద్రం నుండి పోటీచేస్తున్న శ్రీ వి.కె. కృష్ణమీనన్‌కు మద్దతును కోరే అభ్యర్థన విషయమై తమ పార్టీ తీవ్రంగా యోచించగలదని ప్రతిపక్షకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకర్‌నారాయణన్ నేడిక్కడ తెలిపారు

శ్రీ మీనన్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారనీ. ఆయన అధికారకాంగ్రెస్ సంఘటనలో భాగస్వామియైన పి.ఎస్.పి

(మిగతా 2వ పేజీలో)

శాంతియుతంగా కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఫారూఖ్ విజ్ఞప్తి

అబ్దుల్లా ప్రభృతులపై బహిష్కరణ ఉత్తర్వులు రద్దుచేయాలని అభ్యర్థన

శ్రీనగర్, ఫిబ్రవరి 7

ప్రస్తుతం నెలకొన్న తీవ్రపరిస్థితిని ప్రశాంత పరచడానికి స్నేహపూర్వకమైన ధోరణిని అవలంబించాలని కాశ్మీర్ "అజాదీ యాక్షన్ కమిటీ" అధ్యక్షుడు మౌల్వీమొహమ్మద్ ఫారూఖ్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి పాక్ ప్రెసిడెంటు యాహ్యాఖాన్‌కు విజ్ఞప్తి చేసారు.

ఇటీవల భారత విమానాన్ని బలవంతంగా లాహోర్‌కు మళ్లించి పేల్చివేసిన సంఘటన గురించి పేర్కొనకుండా ఉభయ దేశాల మధ్య సంబంధాలు చెడిపోయినాయని మాత్రం ఆయన అన్నారు.

భారత ఉపఖండంలో సుస్థిరమైనశాంతి స్థాపనకు ఉభయదేశాల నాయకత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

కాశ్మీర్‌కు స్వయం నిర్ణయాధికారం కావాలన్న అభ్యర్థన గురించి ప్రస్తావించి అందుకు తమ పోరాటం మాత్రం సాగుతూనే ఉండగలదని ఫారూఖ్ అన్నారు.

పాకిస్తాన్ నూతనరాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత భారత పాకిస్తాన్లు కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించవచ్చునని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

షేక్ అబ్దుల్లా, మిర్జా అఫ్జల్ బేగ్ జి.ఎం. షాలపై బహిష్కరణ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజలను నిర్బంధంగా సైన్యంలో చేర్చేందుకు అజ్ఞాత నాగాలయత్నం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ)

శిక్షణతో అదృశ్యమైపోతున్న నాగా విద్రోహుల దళాలను మరల పటిష్ఠంచేసే నిమిత్తం అజ్ఞాతనాగాలు ప్రజలపై ఒత్తిడి చేసి బలవంతంగా సైన్యంలోచేరే ప్రయత్నాలు చేస్తున్నారని నాగాలాండ్ నుండి వేడందిన వార్తలు తెలియజేశాయి

నాగాలు ప్రతి పది కుటుంబాలనుండి ఒకవ్యక్తిచొప్పున పజలను బలవంతంగా సైన్యంలో చేరుస్తున్నారని అటికుడు అంగీకరించని వారినుండి వెయ్యిరూపాయలు నుండి పదమూలు చేస్తున్నారని నాగాలాండ్ వార్తలు తెలియజేశాయి.

ఈ కారణంగా లోధా ప్రాంతంలో శీతాకాలపు సెలవులకై ఇంటికుపోయిన విద్యార్థులు ఈ ఒత్తిడినుండి తప్పించుకొనడానికై సెలవులు పూర్తికాకముందే రాష్ట్రాలదాని కొహిమాకు చేరుకున్నారనికూడా వార్తలు తెలియజేశాయి.

ప్రధాని సభలను బహిష్కరించాలని ప్రజాసమితి పిలుపు

హైదరాబాదు, ఫిబ్రవరి 7 (యుఎన్ఐ):

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగాని ఇతర కేంద్ర నాయకులుగాని ఎన్నికల ప్రచార నిమిత్తం తెలంగాణా ప్రాంతంలో పనంగించే సభలనుబహిష్కరించాలని తెలంగాణా ప్రజాసమితి విద్యార్థి సంఘం నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.

తెలంగాణాపట్ల కేంద్రనాయకులు అవలంబిస్తున్న వైఖరిపట్ల నిరసన ప్రదర్శించాలని ఉభయ సంస్థలు సంయుక్తప్రకటనలో కోరాయి.

హైదరాబాదు, సికిందరాబాదు అభ్యర్థులు డాకర్ మెల్కోటే ఎమ్. ఎమ్. హాషిమ్ కూడా శ్రీమతి ఇందిరాగాంధీ సభను బహిష్కరించాలని కోరారు.

తెలంగాణ హైస్కూళ్ళ కార్యాచరణ సమితి, నగరంలోని కార్మిక నాయకులు గమస్తాసంఘ నాయకులుకూడా బహిష్కరణ కార్యక్రమాన్ని బలపరిచారు

కలకత్తాలో మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు నితయ్‌ముఖర్జీ హత్య

కలకత్తా, ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ)

మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ నితయ్‌ముఖర్జీని మరో ఇద్దరు వ్యక్తులను నేడు హత్యచేశారు

కలకత్తా దక్షిణ శివార్లలోని శ్రీ ముఖర్జీ ఇంటిపై కొందరు యువకులు బాంబులతో దాడిచేసి ఆయనను కత్తితోపొడిచిచంపారు. శ్రీ ముఖర్జీ భార్యకుకూడా గాయాలు తగలగా, ఆమెను ఆస్పత్రిలో చేర్చారు.

అహమదాబాద్‌లో కర్ఫ్యూ విధింపు

అహమదాబాద్ ఫిబ్రవరి 7

రాళ్ళు రువ్వడం, గృహదహనాల సంఘటనల కారణంగా అహమదాబాద్ నగరంలోని సారంగ్‌పూర్, ఖాడియా ఏరియాలో కొన్ని బస్తీలలో నేటి రాత్రి 8 గంటల మొదలు రేపు మధ్యాహ్నం 12 వరకు పోలీసు కమిషనర్ కర్ఫ్యూ విధించారు

జనం గుంపులు గుంపులుగా చేరి కొన్ని దుకాణాలపై రాళ్ళు రువ్వినట్లు చెబుతున్నారు.

ఒక లాండ్రీలోనుండి బట్టలు తీసుకు వచ్చి, వాటిని తగలపెట్టారు జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు

నగరంలో కొన్నిప్రాంతాలలో 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలుకూడా విధించారు.

భారత విమానాన్ని బలప్రయోగంతో పాకిస్తాన్‌కు మళ్ళించి, అక్కడ దానిని దగ్ధం చేసినందుకు నిరసనగా జనసంఘ నగరశాఖ ఆధ్వర్యంలో అంతకు ముందు ఊరేగింపు బహిరంగసభజరిగాయి

పాకిస్తాన్ విమానాల రాకపోకలు తగ్గింపు

సింహళంపైగా దూరప్రాచ్యానికి మార్గం మళ్లింపు

ఇస్లామాబాద్ ఫిబ్రవరి 7 (రాయిటర్)

పాకిస్తాన్ నుండి యూరోప్‌కు వారానికి 12 సార్లు వళ్లే పాకిస్తాన్ అంతర్జాతీయ విమానయానాలను 8 సార్లకు తగ్గించినట్లూ టోక్యోకు వెళ్లే మూడు విమాన యానాలను 2 సార్లకు తగ్గించినట్లూ పాకిస్తాన్ విమాన వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి నేడు తెలియజేశారు

దూరప్రాచ్యానికి వెళ్లే పాకిస్తాన్ విమానాల మార్గాన్ని సిలోన్ మీదుగా మళ్లించి నడపటం వల్ల 1260 మైళ్ల అదనపు దూరమూ, 8 గంటల అదనపు కాలమూ పాకిస్తాన్ విమానాలకు తప్పనిసరి అయింది

బర్మా, చైనాలమీదుగా పాకిస్తాన్ విమానాలను నడుపుతూ అత్యవసర విమాన యానం అభివృద్ధి ఏర్పాటు జరిగినట్లు పత్రికలలో వెలువడిన వార్తలను గురించి తనకే తెలియదని పాకిస్తాన్ విమాన వ్యవహారాల అధికార ప్రతినిధి చెప్పారు

విమానాల మళ్ళింపు చర్యల నిరోధానికి అంతర్జాతీయ సమావేశం

అంతర్జాతీయ విమాన సంస్థపక్షాన ఏప్రిల్ మాసంలో మాంట్రియాల్‌లో ఏర్పాటు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ)

పౌర విమానాలను మళ్లించుకొనిపోయే దుండగులకు తోడ్పడుతూనే పోలీసు హింసటంగాని, పేరేపించటంగాని, దేశ దేశాలపై తద్వారా బాధపడే దేశాలు చర్యలను తీసుకోవాలో నిర్ణయించే నిమిత్తం వచ్చే ఏప్రిల్‌లోఅంతర్జాతీయ పౌరవిమాన యాన సంస్థ న్యాయ వ్యవహారాల సంఘం సమావేశమౌతుంది.

ఏప్రిల్ 14 నుండి మాంట్రియల్‌లో ప్రారంభమయే ఈ సమావేశం భారత విమానాన్ని జనవరి 30 న దుండగులు పాకిస్తాన్‌కు మళ్లించుకొనిపోయి లాహోర్‌లో పేల్చివేసిన దృష్ట్యా ప్రాముఖ్యత వహిస్తుంది

అత్యాచారం చేసిన దేశాల అంతర్జాతీయ విమానయానాలను నిలిపివేసేయడం ఆదేశాల విమానాలను ఇతర దేశాలు బహిష్కరించటం ఇత్యాది ముఖ్య చర్యలకు ఈ సమావేశంలో సమ్మతి లభిస్తుంది

ఏ దేశమైనా ఇతరదేశాల విమానాలను అన్యాయంగా హస్తగతం చేసుకొనటాన్ని అణచివేయాలని నిర్ణయిస్తూ గత డిసెంబర్ 16వ తేదిన విమానయాన న్యాయంపై హేగ్‌లో జరిగిన దౌత్య ప్రతినిధుల సమావేశంలో సంకేతాలు వేశారు.

77 దేశాలు సభ్యులుగా గల అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో 12 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు

77 సభ్య దేశాలలోనూ 74 దేశాల ప్రతినిధులు పై తీర్మానాన్ని సమర్థించగా ఎవ్వరూ వ్యతిరేకించలేదు 2 దేశాల ప్రతినిధులు మాత్రం ఓటింగ్‌లో పాల్గొనలేదు పాకిస్తాన్ ప్రతినిధి ఈ సమావేశానికి హాజరు కాలేదని తెలుస్తున్నది. అయినప్పటికి అన్ని సభ్య దేశాలూ ఈ తీర్మానానికి కట్టుబడి యుండక తప్పదు

ప్రపంచంలోని అన్ని దేశాల సహకారంతో విమానాలను అన్యాయంగా మళ్లించుకొని పోవటాన్ని అరికట్టటానికై తీసుకునవలసిన చర్యలను గూర్చి అంతర్జాతీయ పౌర విమానయాసనంస్థ తయారు చేసిన ముసాయిదా తీర్మానం ఆధారంగా జరిగిన ఈసమావేశం ప్రయోజన కరమైన న్యాయ చర్యలను రూపొందించింది

పౌర విమానాలపై బాంబులు వేయటం విద్రోహ చర్యలను పురికొల్పటం ఇత్యాది అత్యాచారాలను అణచి వేసేందుకై అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థ తయారు చేసిన ముసాయిదా తీర్మానం ఆధారంగా వచ్చే సెప్టెంబరునెలలో వివిధ సభ్యదేశాల దౌత్య ప్రతినిధులసమావేశంజరుగుతుంది

ఏప్రిల్ నుండిదక్షిణమధ్య రైల్వేలో కొత్తరైళ్లు

విజయవాడ, ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ)

వచ్చే ఏప్రిల్ ప్రారంభంనుండి దక్షిణ మధ్య రైల్వేలో అదనంగా కొన్ని రైలు సర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు జనరల్ మేనేజర్ ధావన్ లీ నిన్న ఇక్కడ చెప్పారు

గుంటూరునుండి నర్సాపూర్‌కు ఎక్సాకిగా వగడపూట వెళ్లే రైలు, నిడదవోలు భీమవరం మధ్య అదనంగా రెండు రైలు కారులు, నర్సరావుపేట గుంటూరులమధ్య ఉదయానషటిల్ సర్వీసు రైలు, వారానికి రెండు పర్యాయాలు హైదరాబాద్‌నుండి న్యూఢిల్లీకి దక్షిణ ఎక్స్‌ప్రెస్‌లో భాగంగా వెళ్లే నగం ఎయిర్‌కండిషన్డ్ రైలు, గడగ్-బసవనబాగేవాడీలమధ్య రెండు షటిల్ సర్వీసుల అదనంగా ఏర్పాటు చేస్తున్నారు.

రైలు వినియోగదారుల సంఘం సమావేశంలో జనరల్‌లీ ప్రసంగిస్తూ షోలాపూర్-గడగ్ పొడింజరు రైళ్ళను షోలాపూర్-హుబ్లీమధ్య ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చడం జరుగుతుందనీ, హోస్పేట హుబ్లీ రైలును గుంటకల్‌వరకూ నడుపుతామనీ చెప్పారు.

విమానం మళ్ళింపు వివరాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలి

రాష్ట్రపతికి జనసంఘ్ నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ)

రద్దయిన లోకసభలో జనసంఘ్ సభ్యులు శ్రీ కె.ఎల్. గుప్తా ఆర్.ఎస్. విద్యార్థి నేడు రాష్ట్రపతి వి.వి. గిరిని కలుసుకొని "విమానం మళ్లింపు" సంబంధంపై దర్యాప్తునకై నియమించిన కమిటీ ఎంతవరకూ విజయవంతం కాగలిగిందో పరిశీలించవలసిందిగా కోరారు

కేంద్ర ప్రభుత్వము. కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి.ఎమ్ సాదిక్‌ల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉన్నందువల్ల ఈ పరిశీలన అవసరం కాగలదని వారు రాష్ట్రపతికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు

"విమానం మళ్లింపును" గూర్చిన వివరాలు నన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఎరుక పరచేట్లు ఆదేశించవలసిందిగా వారు రాష్ట్రపతిని కోరారు.

తూర్పుపాకిస్తాన్ సరిహద్దులలో పాకిస్తాన్ సేనల కేంద్రీకరణ

కృష్ణగడ్ ఫిబ్రవరి 7 (పిటిఐ యుఎన్ఐ)

తూర్పుపాకిస్తాన్‌లోని కుష్టియాజిలాలో మహిరీపూర్-అంబాగన్ ప్రాంతం సరిహద్దులలో పాకిస్తాన్ సైనిక దళాలను పెద్ద సంఖ్యలో కేంద్రీకరిస్తున్నట్లు నేడిక్కడకు అందిన వార్తలబట్టి తెలుస్తున్నది

పాకిస్తాన్ సైనికులపద్ద ఆధునిక ఆయుధాలు ఉన్నాయనీ, సైనిక రవాణా శకటాలు విస్తృత సంఖ్యలో కనిపిస్తున్నాయనీ అదే వార్తలు తెలుపుతున్నాయి.

పరిస్థితిని శ్రద్ధగా గమనిస్తున్నామని భారత సరిహద్దు రక్షణదళం అధికారి ఒకరు ఇక్కడ చెప్పారు

పాకిస్తాన్ సైన్యాన్ని సమీకరిస్తున్న ప్రదేశం భారత భూభాగంలోని బెటాయ్ అనే సరిహద్దు గ్రామానికి అభిముఖంగా ఉంది. బెటాయ్ గ్రామంతహ టా పోలీసు స్టేషన్ అధికార పరిధిలోనిది.

ఆ ప్రదేశంలో కొంతదూరం రోడ్డు విషయమై ఇరుయదేశాలమధ్య వివాదం అవరిష్కృతంగా ఉందని సరిహద్దురక్షణ దళం వర్గాలవారు చెప్పారు

దుందుడుకు పద్ధతి వల్లనే 1962లో ఘోర పరాజయం

నెహ్రూ, మీనన్లపై జనరల్ థాపర్ విమర్శ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ)

1962 సంవత్సరంలో చైనా సేనలతో పోరాడినప్పుడు మనవాళ్ళ అయుధాలు యుద్ధ సామగ్రిగానీలేని మన సైన్యాన్ని ఆ పరిస్థితులలో చైనాసైన్యంవైపు పంపవాడన్న భారత సేనాధిపతులు అభిప్రాయపడినా నెహ్రూ మీనన్‌లు పెడచెవిన పెట్టి మన సేనలు నడవిన దుస్థితి పరాజయం తలిగిందని ఆనాడు తివిధదళాల ప్రధానాధికారిగా పనిచేసిన శ్రీథాపర్, చెప్పినట్టుసేట్స్‌మన్ దినపత్రికకు సంపాదకుడు శ్రీ కుల్దీప్ నాయర్ వ్రాసిన పుస్తకం "భారత చైనా గడ్డ సంవత్సరాలలో" వెల్లడించారు.

భారతసేనలు ముందుకు సాగకముందే నా పదవికి రాజీనామా ఇచ్చి యుంటే ఈ మోర పరాజయాన్ని నిరోధించియుండేవాణ్ణేమో అని శ్రీ థాపర్ శ్రీ కుల్దీప్ నాయర్‌తో అన్నారట

చైనా సేనలు 1958లో ఉన్నప్రదేశం నుండి 1961 జూన్ నాటికి సింకియాంగ్ టిబెట్‌రోడ్‌కు పశ్చిమంగా 70 మైళ్ళ దూరం చొచ్చుకొనివచ్చి ఈ విధంగా 12 వేలచదరపు మైళ్ళ ప్రాంతాన్ని ఆక్రమించుకున్న తరువాత 1962 ప్రాంతంలో అవకాశం దొరికిన ప్రతిచోట భారతసైనిక చౌకీలు నెలకొల్పడం ప్రారంభించారనీ, ఒక దశలో చైనాసైనిక శ్రేణుల వెనుక భాగంలోకి కూడా చొచ్చుకొనిపోయి సైనిక కాపలా కేంద్రాలు నెలకొల్పారనీ నెహ్రూగారి ఈ పురోగమనవిధానం చైనీయుల ఎదుట దెబ్బపల్లతుత్తినియలైందనీ జనరల్ థాపర్ చెప్పినట్టు శ్రీ కుల్దీప్ నాయర్ తన గ్రంథంలో వ్రాసారు.

బక్రీద్ సందర్భంగా నగరంలో లక్షమంది ముస్లిముల ప్రార్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 7

ఈదుజుహా (బక్రీద్) సందర్భంగా నేడు వేలాది మంది ముస్లిములు ఇక్కడ మీర్‌ఆలం ఈద్‌గాలోనూ నగరంలోని ఇతర మసీదులలోనూ ప్రార్థనలు జరిపారు.

హైదరాబాద్ నగరం దక్షిణాగ్రాన మీరాలమ్ తటాకం ఒడ్డునగల ప్రార్థన వేదిక (ఈద్‌గా) వద్ద సుమారు లక్షమంది ముస్లిములు ప్రార్థన జరిపారు.

ఈద్‌గాయట్టూ దూరప్రదేశాలకు తాలు ఏర్పాటు చేసారు పక్షపోర్టు అధికార్లు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మక్కామసీదులోనూ సికిందరాబాద్ మసీదులోనూ ప్రార్థనలు జరిగాయి.

పశ్చిమ రైల్వేలో 195 ట్రెయిన్ల రద్దు

అహమదాబాద్ ఫిబ్రవరి 7 (యుఎన్ఐ)

ముఖ్యమైన గూడ్స్ ట్రెయిన్లకు బొగ్గు కొరతను నివారించే నిమిత్తం పశ్చిమ రైల్వేఅధికారులు 195 ప్యాసింజర్ ట్రెయిన్లను తాత్కాలికంగా రద్దు చేసారు.

గుంటూరు—విజయవాడల మధ్య త్వరలో టెలిఫాక్టరీ స్థాపన

గుంటూరు, ఫిబ్రవరి 7 (యు.ఎస్.ఐ)

గుంటూరు-విజయవాడమధ్య 10 కోట్ల పెట్టుబడితో టెలి ఉత్పత్తి కర్మాగారం త్వరలో నెలకొల్పనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

గుంటూరు మెడికల్‌కాలేజ్ రజతోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి పైవ్రకటన చేసారు

రాష్ట్రంలో విద్యారంగంపై వ్యయం గత మూడేళ్లలో 36 కోట్ల నుండి 60 కోట్లకు పెరిగిందని ఇది విద్యారంగంలో అభివృద్ధిని సూచిస్తున్నదని ఆయన అన్నారు

హోమ్‌మంత్రి శ్రీ జె. వెంగళరావు అంతకుముందు వైద్య ప్రజారోగ్యవదర్శనను ప్రారంభించారు

వైద్యప్రజారోగ్యశాఖ డైరెక్టరు డాక్టరు రమేష్‌పాయి అధ్యక్షత వహించారు

భూగర్భ జలసంపద వినియోగానికి దశవర్ష ప్రణాళిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

భూగర్భ జలాలను వినియోగంలోనికి తేవడానికై దశవర్ష ప్రణాళికను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏర్పరచిన కేంద్ర భూగర్భ నీటివనరుల సంస్థ నిదం చేస్తున్నది

ఈ సంస్థ తాను సిద్ధంచేసే ప్రణాళికను అమలు పరచేనిమిత్తం సమితి అనుబంధ సంస్థలనుండి, వివిధ దేశాలనుండి సహాయాన్ని సంపాదించదలచున్నది

ప్రత్యేకరాష్ట్రవాదుల మధ్య సమైక్యతకోసం ఇదరు విద్యార్థుల నిరాహారదీక్ష

హైదరాబాద్ ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

ప్రత్యేక రాష్ట్రవాదులు సమైక్యం కావాలనికోరుతూ ఇద్దరు విద్యార్థి నాయకులు శ్రీ కె.నుబాకర్ రెడ్డి, శ్రీ ఎ అశోక్‌కుమార్ నేడిక్కడ నిరాహారదీక్ష పారంభించారు

మూడువిభిన్నసంస్థలకుచెందిన ప్రత్యేక రాష్ట్రవాదులు లోకసభ ఎన్నికలలో పోటీ చెయ్యడం వీరికు ముఖ్యంగా విద్యార్థులకు అయోమయంగాఉందని వారిద్దరు ఒక ప్రకటనలో చెప్పారు

ప్రత్యేక రాష్ట్రవాదుల సంస్థలు విబేధాలను విస్మరించి. సమైక్యంగా పని చెయ్యడానికి నిర్ణయించేవరకు తమ నిరాహారదీక్ష కొనసాగుతుందని తెలిపారు.

నేడే ప్రారంభం
సాయంకాలం 5 గం.
* అందమైన చీరెలకు అపూర్వమైన కేంద్రం
* రకరకాల చీరెలకు రమ్యమైన నిలయం
* స్త్రీలకు అనువైన వస్త్రాలయం
చీరెలు మరియు సూటింగులకు
స్త్రీ, పురుషుల ఆగమనం
Fashions
ఫ్యాషన్స్
జంటనగరాలలో
సరికొత్త షోరూమ్
బషీర్‌బాగ్ లేడీ హైదరీక్లబ్ ఎదుట. హైదరాబాదు
మా షో విండోను బొంబాయి కళాకారుడు
వినోద్‌కుమార్ వస్త్రాల పండుగగా అలంకరించారు
అభిమానులకు, స్నేహితులకు సుస్వాగతం
సా. 5 రా 9 గం. మధ్య విచ్చేసి ఆశీర్వదించ గోర్తాము
అభినందనలతో:
ఉతమ్‌చంద్ చండీరామ్
మరియు ఇతర బాగస్వాములు
దీనిని వ్యక్తిగత ఆహ్వానంగా భావించవలెను
గమనిక
"చిన్మయి మిషన్" శ్రీ స్వామి దయానంద సరస్వతి ప్రారంభోత్సవం దేయుటకు దయతో అంగీకరించారు.
సా: 5—00 నుండి 5 30 వరకు "సంకీర్తన"
సా 5-3 కు "ప్రారంభోత్సవం"
(A.A.)

అభివృద్ధి ఫలితాలు అందరికీ అందడానికి సమర్థమైన చర్యలు

గౌహతిలో ప్రధాని ఇందిర పసంగం

గౌహతి ఫిబ్రవరి 7 (యు. ఎన్. ఐ)

అభివృద్ధి ఫలితాలు అన్నివర్గాల ప్రజలకు లభించేలా సమర్థమైన చర్యలను తీసుకొనవలసిన అవసరంకలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మొన్న పేర్కొన్నారు

ఇక్కడ ఎన్నికలసమావేశంలో పసంగిస్తూ శ్రీమతిగాంధీ అర్థికాభివృద్ధి మన దేశంలో సవ్యంగా జరుగలేదని కొందరి దేశంలో అర్థికాధికారం పేరుకొనిపోతున్నదని అన్నారు

సామ్యవాద సమాజాన్ని ఏర్పరచడానికి తీసుకునే ప్రతిపత్తిను అభివృద్ధినిరోధకులు విరోధించుతున్నారని అందువల్ల ప్రభుత్వం ప్రజల నుండి అధికారాన్ని పొందదలచుస్తున్నదని ఆమె వివరించారు. వివిధ రాష్ట్రాలలో భారీపరిశ్రమలను నెలకొల్పాలనే అభ్యర్థనలను ప్రస్తావిస్తూ భారీ పరిశ్రమలవల్ల నిరుద్యోగం వెనుకబడినతనం పరిష్కారం కాలేదని శుద్ధకరం పరిశ్రమలను లఘుపరిశ్రమలను నెలకొల్పాలని ప్రధాని సూచించారు కేంద్రంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే అది గట్టి చర్యలను తీసుకొన గలుగుతుందని ఆమె అన్నారు అర్థాంతర ఎన్నికలు దేశంలో కొత్త అధ్యాయాన్ని సృష్టించుతాయని ప్రధాని అభిప్రాయ పడినారు

ప్రధాని నిన్న అగర్తలా, విల్చార్, పిబ్రాగర్‌లను పర్యటించి నేడుసివాగార్ తేజ్‌పూర్, గౌహతి, బార్పేట, దుబ్రిలలో ఎన్నికల సభలలో ప్రసంగించారు. రేపు ఆమె ఉత్తర బెంగాల్ బీహార్‌లోని కొన్ని ప్రాంతాలలో పర్యటించి సాయంత్రానికి కలకత్తా వస్తి ఎన్నికల సభలో ప్రసంగించుతారు

కొర్హాట్‌లో వ్యక్తిగత ప్రదర్శనలను ఏర్పాటు చేసినందున ప్రధాని అక్కడికి వెళ్ళలేదు.

బొంబాయిలో గృహ నిర్మాణ పథకానికి 5 కొట్ల సహాయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7

బొంబాయి నగరంలో మురికివాడలలో నివసించే ప్రజలకూ బలహీన వర్గాలకు చెందిన ప్రజలకూ, గృహనిర్మాణ పారిశ్రామిక కల్పించడానికి సంబంధించిన ఒక పథకానికి రూ 5 కొట్లు ఋణంగా మంజూరు చేయడానికి గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి పథకాలకు ద్రవ్య సహాయంలేసే కేంద్ర సంస్థ అంగీకరించింది. మహారాష్ట్ర ప్రభుత్వం అనుబంధపే ఈ పథకానికి తక్షణమే 25 లక్షల రూపాయలు అందజేయడానికికూడా ఈ సంస్థ అంగీకరించింది.

ఈ పథకం క్రింద వెస్టరన్ ఎక్స్‌ప్రెస్ హైవే వెంబడి మాహిమ్ కట్టమంచి శాంతాక్రుజ్ విమానాశ్రయంవరకూ ఉన్న 256 ఎకరాల ప్రాంతాన్ని సేకరించి అ

కుటుంబనియంత్రణపై సలహాలు ఇవ్వడానికి విస్తృతంగా ఏర్పాట్లు

ప్లానింగ్ కమిషన్ ఉపసంఘం సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 (యు ఎన్ ఐ)

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల పురోగతి మొత్తం మీద సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ. అన్ని రాష్ట్రాలలోనూ, అన్ని జిల్లాలలోనూ ఒకే రకంగా కార్యక్రమాలు అమలు కావడంలేదు

కార్యక్రమం పూర్తిగా విజయవంతం కావాలంటే, ఇంకా కొన్ని లోపాలను సవరించవలసిఉంది

కుటుంబనియంత్రణ కార్యక్రమాలను దేశమంతటా అమలు జరుపుతూ ఉన్నందువల్ల 'పరిమిత కుటుంబం' అవశ్యకతను ప్రజలు అంతకంతకూ ఎక్కువగా గుర్తిస్తున్నారు ఈ కార్యక్రమాన్ని అమలు జరపడానికి దీక్షా దక్షతలు కలవారూ సమర్థులయిన నాయకులు అన్ని స్థాయిలలో ఉండే వక్షంలోనూ. కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి ప్రజలకు తెలియజెప్పి వారికి అవసరమైన సలహా సంప్రదింపుల నివ్వడానికి ఇప్పట్లో కంటే ఎక్కువగా కృషి చేసే వక్షంలోనూ దేశజనాభా పెరగకుండా చూడడానికి సాధ్యమవుతుంది

ప్లానింగ్ కమిషన్ వివిధ కార్యక్రమాలు పదతాలూ అమలు జరుగుతున్న తీరును సమీక్షించి. ఫలితాలను అంచనా వేసే సంస్థ. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరును పరిశీలించి పైన పేర్కొన్న అభిప్రాయాలను తెలియజేసింది ఈసంస్థ తన నివేదికలో ఇంకా ఇలా పేర్కొన్నది. వివిధ సంస్కృతులకూ, వేర్వేరు వృత్తి వ్యాపారాలకూ చెందిన ప్రజలు కుటుంబ నియంత్రణ కార్యక్రమం పట్ల ప్రదర్శిస్తున్న ఆసక్తి ప్రోత్సాహకరంగా ఉన్నట్లుతేలింది. కుటుంబ నియంత్రణ పద్ధతుల నవలంబించడానికి ఆయా ప్రాంతాలలోని స్థానిక నాయకులు ప్రోత్సహిస్తున్నారు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలుజరిపే సిబ్బంది గ్రామస్థులను కలుసుకోవటమూ. విస్తరణ శిక్షణలో స్థానిక నాయకులూ, గ్రామస్థులూ పాలొనడమూ, కూడా ఈ కార్యక్రమాన్ని సంతృప్తికరంగా అమలు జరపడానికి దోహదం చేస్తున్నాయని ఈ సంస్థ నివేదికలో పేర్కొన్నది

కడప జిల్లాలో మంచి. 114 కుటుంబ నియంత్రణ కేంద్రాల నుంచీ 850 గ్రామాల నుంచీ, 250 మందికి పైగా సిబ్బంది నుంచీ, సుమారు 7 వేల గ్రామస్థుల నుంచీ సేకరించిన సమాచారం ప్రాతిపదికగా ఈ పరిశీలన జరిగింది ఈ సందర్భంలో కుటుంబ నియంత్రణ పద్ధతుల నవలంబించిన సుమారు 6,000 మందిని కూడా కలుసుకొని వారి అభిప్రాయాలు తెలుసుకొన్నారు

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల పరిశీలనలో పాల్గొన్న సభ్యులు ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాలలో పర్యటించారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల భావాలనూ అంచనా వేయడానికి ఈ పరిశీలన దోహదం చేసింది.

ఆసిఫ్‌నగర్‌లో బాలురపఠనాలయ వార్షికోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఆసిఫ్‌నగర్‌లో బాబా నెహ్రూ బాలుర పఠనాలయ ఐదవవార్షికోత్సవం గత మంగళవారంనాడు జరిగింది. తత్సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షతవహించారు

సంస్థలెక్కలను, ఆశయాలను అధ్యక్షుడు శ్రీ ఎస్ దామోదరరావు వివరించారు కార్యదర్శి: కె. నర్సింహారెడ్డి వార్షిక నివేదిక చదివారు.

రాష్ట్ర పౌరగ్రంథాలయ శాఖ డైరెక్టర్ శ్రీ కె వి వి సుబ్బారావు, శ్రీ వి జనార్దన్ రెడ్డి మొదలైనవారు ప్రసంగించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు శ్రీ కె వి వి సుబ్బారావు బహుమతి ప్రదానం ఏర్పాటు చేసారు.

సహాయకార్యదర్శి శ్రీ టి. నర్సింగరావు వందన సమర్పణ చేశారు.

వీరిసిల్లగ్రామీణవిద్యుచ్ఛక్తి సంఘానికి 2 లక్షల వాటాధనం సేకరణ

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, ఫిబ్రవరి 7

సిరిసిల్ల గ్రామీణ విద్యుచ్ఛక్తి సంఘం డైరెక్టర్లబోర్డు సమావేశం ఇటీవలజరిగింది జిల్లాకలెక్టరు. డైరెక్టర్లబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎస్ వి సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు

మొత్తం 6680 మంది సభ్యులద్వారా రెండులక్షలరూపాయల వాటా ధనాన్ని సేకరించినట్టు జనరల్ మేనేజర్ శ్రీఅబ్దుల్ కరీంఖాన్ తన నివేదికలో పేర్కొన్నారు

న్యూఢిల్లీలోని కేంద్రప్రభుత్వ గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ ఇటీవల మంజూరు చేసిన 40 లక్షల రూపాయలతో ఈ సంఘానికి ఇంత వరకు 105 లక్షల ఆస్తినమకూరినదని ఈ మొత్తంలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన సిరిసిల్లతాలూకాలోని ఆస్తులు 48 లక్షలమేరకు కలవని నివేదికలో వివరించారు

డిసెంబర్ వరకు ఈ సంఘంద్వారా 18 గృహాలు, 60 వ్యవసాయిక, 2 పారిశ్రామిక మరి రెండు ఇతర సర్వీసులకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసినట్లు నివేదికలో తెలిపారు

4787 మంది విద్యుచ్ఛక్తి వినియోగదారులకు 502918యూనిట్లవిద్యుచ్ఛక్తిని విక్రయించగా డిసెంబర్‌వరకు 111819 రూపాయలు లభించినట్లు నివేదికలో పొందుపరచారు.

అంతకుముందు శ్రీ సుబ్రహ్మణ్యం, మానేరునదిఒడ్డున తయారవుతున్న విద్యుత్ స్తంభాలకు ప్రారంభోత్సవం చేసారు.

పాటలుపాడుతూ సినీ దర్శకుని ఎన్నికల ప్రచారం

గౌహతి ఫిబ్రవరి 7 (యు. ఎన్ ఐ)

అస్సామ్‌లోనిమంగల్‌దాయ్ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న సిపుల్ బెమ్ క్రాటిక్ పార్టీ అభ్యర్థి, సినీ డైరెక్టర్ సినిమా పాటలు రచయిత, శ్రీ టూ పేన్ కొంజారిజా ఎన్నికల సభలలో పాటలు పాడుతూ ప్రచారం సాగిస్తున్నారు.

పాక్ ఏజెంట్ల దుశ్చర్య పట్ల రాష్ట్ర యువజన కాంగ్రెస్ నిరసన

హైదరాబాద్ ఫిబ్రవరి 7

భారత విమానాన్ని లాహోర్‌కు మళ్ళించి, కాల్చివేసిన పాకిస్తాన్ ఏజెంట్ల దుశ్చర్యలను ఖండిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఒక తీర్మానం ఆమోదించినది

ఈ నెల 6న గాంధీ భవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ సమావేశానికి కార్యదర్శి శ్రీ ఎన్. ఇందసేన్‌రెడ్డి అధ్యక్షత వహించారు

నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ యాదగిరి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ రహమత్‌అలీ యువజనవిభాగం కన్వీనర్ శ్రీ ఎం అబుబేకర్ పాకిస్తాన్ ఏజెంట్ల దుశ్చర్యలను ఖండించారు.

జాతీయ విద్యార్థి సంఘం

భారత విమానంలాహోర్‌కు మళ్ళించి కాల్చివేసిన దుండగుల చర్యలకు నిరసన తెలుపుతూ జాతీయ విద్యార్థి సంఘం సంయుక్త కన్వీనర్ శ్రీ డి. శ్రీనివాస్ న్యూసైన్సు కళాశాల విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ కె. యాదవిందర్ ఒక ప్రకటన చేసారు

ఒక వన్నాగం ప్రకారం భారత విమానాన్ని లాహోర్‌కు మళ్ళించడంలో దుండగీండ్రకు సహకరించిన పాకిస్తాన్ ప్రభుత్వం ఈ విషయంలో మన ప్రభుత్వానికి క్షమాపణ చెప్పుకోవాలని వారు కోరారు.

ఉభయదేశాల మైత్రికి సుహృద్భావం కలిగించే పాకిస్తాన్ కవ్వింపు చర్యలను పతిఘటించి తగినబుద్ధి చెప్పాలని వారు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

ఈ సమస్యవై తీవ్ర చర్యలు గైకొనకపోయినట్లయితే దేశంలో శాంతిభద్రతలకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందని వారు హెచ్చరించారు.

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 7

చెన్నరాయనిగుట్టలో శ్రీ చెన్నకేశవస్వామి వారి బహ్మోత్సవాలు ఈనెల 15వ తేదీనుండి 23వ తేదీ వరకు జరుగుతాయి

ప్రతినిత్యం పూజలు, అభిషేకాలు, స్వామివారి సేవలతోపాటు 19వ తేదీ ఉదయం 11 గంటలకు తిరుకళ్యాణం (తలంబ్రాలు) 20వ తేదీ మధ్యాహ్నం రథోత్సవం, 21వ తేదీ ఉదయం 9 గంటలకు చక్రతీర్థ సేవ అశ్వవాహన సేవ మొదలైన కార్యక్రమాలు జరుగుతాయి

ఉత్సవాల సందర్భంగా నిర్వహించే, ధార్మిక సాహిత్య సంగీత మహానాటకాలు స్వామి వారి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించాలని దేవస్థానం కమిషనర్ శ్రీరామ కృష్ణమూర్తి పత్రికా ప్రకటనలో విజ్ఞప్తిచేసారు.

నిజామాబాద్‌లో గోశాల కమిటీ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఫిబ్రవరి 7

నిజామాబాద్‌లోని గోశాల కమిటి వార్షిక ఎన్నికలు శ్రీ మన్నారాం గుప్త అధ్యక్షతన ఇటీవల జరిగాయి. ఈక్రింది వారు నూతన సంవత్సర కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ మన్నారాంగుప్త ఉపాధ్యక్షులు: శ్రీ మదన్‌లాల్ సోనీ, శ్రీ వి. వీరేశం; గౌరవ ప్రధాన కార్యదర్శి: శ్రీ ముక్కా సీతారాంగుప్త సంయుక్త కార్యదర్శి: శ్రీ శ్రీనివాస్ బంగ్, సహాయ కార్యదర్శి: శ్రీ దేవత పాపయ్య, కోశాధికారి: మేలరాజ్ లోహియా

సలహాదారుడు: శ్రీ రాధాకిషన్ మలానీ.

సభ్యులు: శ్రీయుతులు మురళీధర్ అత్తాల్ బాల్‌కిషన్ సోని పార్టీ శివయ్య బంకట్‌లాల్ బజాజ్. చిన్న సాయన్న. శ్యాంసుందర్ బాజు. రామస్‌దాస్‌షా, జయరాంరాయ్ నాగన్న

రాష్ట్రంలో స్వశక్తిపై ఆధారపడుతూ నడుపుతున్న గోశాలలో నిజామాబాద్ గోశాల ఒకటి ఈ గోశాలలో 890 పశువులు ఉన్నాయి. స్వచ్ఛమైన ఆవుపాలను చౌకధరపై ఈ గోశాల నుండి సరఫరా చేస్తుంటారు

చిత్తూరుజిల్లాలో చెరకు పంట అత్యధిక ఉత్పత్తి

హైదరాబాద్. ఫిబ్రవరి 7

చిత్తూరుజిల్లా, చంద్రగిరిబ్లాకు, మంగాపురం గ్రామానికి చెందిన శ్రీ ఎ. వెంకటకృష్ణయ్య, 1970-71సంవత్సరం పంటల పోటీలో ఎకరాకు 121.025 టన్నుల చెరకు ఉత్పత్తిచేశారు

శ్రీ వెంకటకృష్ణయ్య 75సెంట్లభూమిలో లోతుగా త్రవ్విన వరసల పద్ధతిలో సిఓ 419 రకం చెరకు పంటవేసి నాలుగు వేల రూపాయల ఆదాయం పొందారు సెంటుకు 1210 కేజీల పంట అంటే ఎకరాకు 121 టన్నుల పంట ఉత్పత్తి అయింది. పైరు సగటుఎత్తు 500 సెంటిమీటర్లు చెరకుగడ లావు 11 సెంటిమీటర్లు, గడబరువు మూడున్నర కేజీలు. సెంటు భూమిలో చెరకుగడలమొత్తం సంఖ్య 440ఉన్నాయి

చిత్తూరు జిల్లాలో యింతవరకు యీ పంట అత్యధిక ఉత్పత్తి యిదేనని భావిస్తున్నారు.

ఎగుమతి వాణిజ్యాన్ని ప్రోత్సహించే నిమిత్తం ప్రత్యేక సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (యు ఎన్ ఐ)

అమెరికా కెనడా పశ్చిమఐరోపా దేశాలు, జపాన్ దేశాలకు నిరాటంకంగా ఎగుమతి చేయదగిన వ్యాపారసంస్థలకు అవసర సౌకర్యాలను కల్పించనున్నట్టు ప్రభుత్వం వాణిజ్య అభివృద్ధి సంస్థ ఒక పథకాన్ని రూపొందించింది

పైన పేర్కొన్న దేశాలకు సైకిళ్ళు వాటి విడిభాగాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు వరి ప్రాంతాలకు ఉపకరించే సామగ్రి, కుట్టు మిషన్లు వాటి విడిభాగాలు, ఆటోమొబైల్ సామగ్రి ప్లాస్టిక్, సామగ్రి ఎండ్లదారాలు మురబ్బాలు ఎగుమతి చేయడానికి ఈ పథకాన్ని అనుసరించి హామీపత్రాన్ని ఇస్తారు

విదేశ వాణిజ్య మంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం వాణిజ్య పక్షోత్సవం జరిపారు. ఈ సందర్భంగా విదేశాలకు కైవసం చేసుకుని ఎగుమతి చేసే దేశీయ పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులను విదేశాలనుండి తెప్పించి ఇస్తుంది. విదేశాలకు ఎగుమతులను ప్రోత్సహించడానికి అవసర సౌకర్యాలను కల్పించుతుంది.

వరంగల్ లోకసభ స్థానానికి శంకర్‌రావు పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (పి.టి ఐ)

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేస్తున్నవారిలో విచారణలో ఉన్న శ్రీ శంకర్‌రావు ఉన్నారు ఆయన నిన్న నామినేషన్‌ను దాఖలుచేశారు

కొంతకాలం క్రితం కమ్యూనిస్టు రెవల్యూషనరీ పార్టీ నాయకుడు టి. నాగిరెడ్డిని మద్రాస్‌లో అరెస్టుచేసినప్పుడు ఆయనతో పాటు శ్రీ శంకర్‌రావునుకూడా అరెస్టు చేశారు

22నుండి వెటర్నరీ సిబ్బంది టీకాల టీలు

హైదరాబాద్ ఫిబ్రవరి 7

వైఎస్ కేంద్ర ఆడిటోరియంలో కళాసాహితి హైదరాబాద్ ఆధ్వర్యాన ఈ నెల 22వ తేదీలో నాటకల పోటీలు నిర్వహిస్తారు

ఈ పోటీలలో జిల్లాస్థాయిలకు చెందిన వివిధ పత్రికా నాటక సమాజాలు పాల్గొంటాయి. ఇతర వివరాలకై "కళాసాహితి 2-1-561 నల్లకుంట హైదరాబాద్-20" అనేచిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చునని ఉపాధ్యక్షుడు శ్రీ ఎ సుబ్బారావు ప్రకటించారు

కూచిలిలో ఆంజనేయస్వామి జయంతి

మెదక్ ఫిబ్రవరి 7

మెదకితాలూకాలోని కూచన్‌పల్లి గ్రామములో శ్రీ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు ఇటీవల జరిగాయి స్వామివారి పూజలు నిత్య అభిషేకాలను వేలాది భక్తులు తిలకించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు బీదలకు అన్నదానంచేసారు

ఉత్సవ కార్యక్రమాలను శ్రీయుతులు మల్లిఖార్జున్ భూమయ్య. చింతల వెంకయ్య గడ్డం విఠల్, ఎన్ సిద్ధిరాములు, కె. అనందం, కె సీతారాములు వెంకటాచారి సత్యనారాయణ పంతులు మొదలైన వారు నిర్వహించారు.

నాచారంలో లక్ష్మి స్టార్చ్ సిబ్బంది సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

నాచారంలో ఆంధ్రప్రదేశ్ లక్ష్మి స్టార్చ్ సిబ్బంది సంఘం (ఐ ఎన్. టి. యు సి అనుబంధ సంస్థ) సర్వసభ్య సమావేశం శ్రీ ఎ కిష్టప్ప అధ్యక్షతన ఫ్యాక్టరీగేటు ముందు నిన్న సాయంత్రం జరిగింది.

సిబ్బంది సమస్యలను చర్చించి వాటి పట్లసంఘంకార్యవర్గంఅవలంబిస్తున్న చర్యలను సమీక్షిస్తూ కార్యవర్గం పై సమావేశంలో అభిప్రాయం తీర్మానం ఆమోదించారు

ఈ క్రింది వారిని నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ ఎస్ ఆర్ మల్లేశ్ ముఖ్యఉపాధ్యక్షులు శ్రీ హలీక్ మహ్మద్ అలీఖాన్ ఉపాధ్యక్షుడు శ్రీ కె చందారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణ సంయుక్త కార్యదర్శి: శ్రీ సయ్యద్ సాదత్ ఆర్గనైజింగ్ కార్యదర్శి. ఇస్మాయిల్ ఖాన్ కోశాధికారి: శ్రీ ఎ జి జనార్దన్‌రెడ్డి

సభ్యులు: శ్రీయుతులు హక్కర్ సైమన్ ఎస్ సుజ్ఞీవరెడ్డి, కె. ఎ రాంరెడ్డి ఎస్ ధర్మయ్య మహమూద్‌అలీ డి యాదిరెడ్డి కె. పాండురంగం

కేంద్రసిబ్బంది సమాఖ్య ఎవరినీ పోటీకి నిలపలేదని వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 (యు ఎన్.ఐ.)

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. సుధీంద్రనను ఎన్నికలలో పోటీకై సంఘం బలపరస్తున్నట్లు వెలువడిన వార్తలు అసత్యమని ఉద్యోగులు కార్మికులు ప్రకటించారు

సంఘం కార్యదర్శులు శ్రీ ఎన్ జి. ఆయ్యర్. శ్రీ బి డి సయానీలు ఈ సందర్భంగా ఒక ప్రకటనచేస్తూ శ్రీ మధుసూదన్ తన పదవిని స్వప్రయోజనాలకై వినియోగించుకుంటున్నారనీ ఎన్నికలలో పోటీచేయడానికై చేసిన నిర్ణయంకేవలం ఆయన వ్యక్తిగతమేనని వెల్లడించారు.

ఇతోధికంగా ఉక్కు దిగుమతికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7

ఇంజనీరింగు పరిశ్రమలు, తదితర పరిశ్రమలకవసరమైన ఉక్కును సరఫరా చేసే నిమిత్తం పెద్దఎత్తున ఉక్కును విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతున్నది తమతమ ఉత్పత్తి కార్యక్రమాలను అవరోధం లేకుండా కొనసాగించే నిమిత్తం పారిశ్రామిక సంస్థలు ఉక్కు దిగుమతికై పెట్టుకొన్న దరఖాస్తులను శ్రీ ప్రగతిన సరిశీలించి దిగుమతులను ఆమోదించడం జరుగుతున్నది ఉక్కు భారీ ఇంజనీరింగ్ వ్యవహారాల మంత్రిత్వశాఖ లెక్కల ప్రకారం 1970 డిసెంబర్ నెలలో ప్రభుత్వం రూ 12.24 కోట్ల విలువచేసే ఉక్కు దిగుమతికి లైసెన్సులను మంజూరు చేసింది వీటిలో వాడకందారు ఉక్కును దిగుమతి చేసుకొనేందుకు నిబంధనలను సడలించుతూ 1970 సెప్టెంబరు 11వ తేదీన ప్రభుత్వం జారీ చేసిన 140వ నెంబరు పోటీకు కింద మంజూరు చేసిన లైసెన్సులు కూడా ఉన్నాయి. 1971 జనవరి నెల మధ్య భాగం వరకూ మరో రూ 19.48 కోట్ల విలువచేసే ఉక్కు దిగుమతికై ప్రభుత్వం లైసెన్సులను మంజూరు చేసింది

వాడకందార్లు ఉక్కును దిగుమతి చేసుకొనేందుకు నిబంధనలను సడలించుతూ ప్రభుత్వం 1970 డిసెంబరు నెలలో పకటన చేసినప్పటికీ ఈ సంవత్సరం జనవరి నెల మధ్య భాగం వరకూ ఉక్కు దిగుమతి విషయంలో ఒక్క దరఖాస్తును కూడా ప్రభుత్వం పరిశీలించలేదని కొన్ని పత్రికలలో వార్తలు వెలువడ్డాయి ఈ వార్తలు సరియైనవి కావని ఉక్కు వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది 1970 డిసెంబరు నెలలోనే ప్రభుత్వం చేసిన ప్రకటన క్రింద రూ 5.33 కోట్ల విలువ చేసే 58 దిగుమతి లైసెన్సులను ప్రభుత్వం మంజూరు చేసిందనీ, తత్పశ్చాత్ ఈ సంవత్సరం జనవరి నెలలో కూడా ఉక్కు దిగుమతికై లైసెన్సులను మంజూరు చేయడం జరిగిందనీ ఈ శాఖ పేర్కొన్నది

కడపజిల్లా ఘర్షణలో నలుగురిమృతి

కడప ఫిబ్రవరి 7 (పి టి ఐ)

గత బుధవారం తోడూరు గ్రామంలో రెండు వర్గాలమధ్య జరిగిన ఘర్షణలో ఒకరు చనిపోయారు మరికొందరు గాయపడినారు.

ప్రొద్దుటూరు పోలీసు డిప్యూటి సూపరింటెండెంట్ కోడూరు గ్రామానికి ఈ సంఘటనను గురించి దర్యాప్తు చేయడానికి వెళ్లారు

గురువారంనాడు జమ్ములమడుగు తాలూకా దర్శాపురం గ్రామంలో రెండు వర్గాలవారు ఘర్షణపడగా ముగ్గురు చనిపోయారు పదహారుమంది గొడ్డళ్లు బల్లెములు తుపాకులతో పోట్లాడుకున్నారని తెలుస్తున్నది

హైదరాబాద్ వనస్పతి కార్మికుల సమావేశం

హైదరాబాద్ ఫిబ్రవరి 7

హోలాలీలో ఉన్న "హైదరాబాద్ వనస్పతి" ఫ్యాక్టరీ కార్మికుల సమావేశం ఈ నెల 9వ తేదీన ఫ్యాక్టరీ గేటు వద్ద జరిగినది కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ శితల్‌సింగ్‌లక్కర్ ప్రసంగించారు స్థానికులైనవారు అనేక మంది ఉండగా దీపాలు బెంగాలు రాష్ట్రాలనుండి కార్మికులను తీసుకొనివచ్చి పనిలో పెట్టుకుంటున్న యజమానుల దోరణిని ఖండించారు కార్మికులందరూ ఏకంగా ఉండాలని ఆయన కోరారు



అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము
హైదరాబాద్
ఫల పుష్ప ప్రదర్శనము

సంస్థలకు మాత్రమే పరిమితమైన పోలియేజ్, ఫ్లవరింగ్, పెరెనియల్స్, ఫ్రూట్స్ మరియు వెజిటెబుల్స్ పోటీలో బహుమతి గ్రహీతలు:

క్రమసంఖ్య	పోటీదారుని పేరు	వివరములు
	ప్రథమ బహుమతి –	
1.	డైరెక్టర్, గవర్నమెంట్ గార్డన్స్ హైదరాబాదు.	కోటన్స్, ఎలోకేసియా గ్రూపునకు పెంచిన పోలియేజ్ మొక్కలు (కోనికల్ షేప్‌లో పెంచబడినవి) గెర్బెరా, ఆంటిర్రినమ్ డియాంథస్, ఫ్లవరింగ్ మొక్కల సేకరణ మరియు ఫ్లవరింగ్ మొక్కలలో బొగన్‌విల్లాల సేకరణ.
	ద్వితీయబహుమతి –	
		కాక్టి మరియు సెక్యులెంట్స్ ప్రత్యేకగోనీక్, గెరానియమ్, లార్క్స్‌పూర్, ఆస్టర్స్ పొపీస్ మరియు కోనికల్ షేప్‌లో పెంచిన ఫ్లవరింగ్ మొక్కల గ్రూపులు
	ప్రథమ బహుమతి	
2.	మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్. హైదరాబాదు.	ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో పెరన్స్, క్రోటన్స్, ఆంటిర్రినం, సిన్నరీయా మరియు లార్క్స్‌పూర్.
	ద్వితీయ బహుమతి:-	
		ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో పరాన్స్, డాసీనా, కోనికల్ షేప్‌లో ప్రదర్శించిన పోలియేజి మొక్కల గ్రూపు జీనియా లినియరిస్ మరియు లెర్బెరా
	ప్రథమ బహుమతి:–	
3.	ఓ. సి నెం.67(ఎఫ్ ఎస్ పి)పార్టీ సర్వే ఆఫ్ ఇండియా, మలక్‌పేట.	డిఫెన్ బెచియా మరియు పెంప్స్ పొట్టెడ్ మొక్కలలో బిందాల్ మరియు కాక్టి సక్యులెంట్స్ సేకరణ.
	ప్రథమ బహుమతి:-	
4.	తిరోజ్ గాంధీ పార్కు, ఎం. సి హెచ్. హైదరాబాదు.	కాక్టిడిఫ్- ద్వితీయ బహుమతి:–
5.	అంబర్‌పేట సర్వారీ, ఎం. సి. హెచ్, హైదరాబాదు.	అందరియమ్స్ కాక్టెండులా మరియు ఫ్లవరింగ్ అన్యూయల్స్‌లో డియాంథస్. డాలియా వోనాలో ప్రథమ బహుమతి; డిఫెన్ బెచియా మరియు ఎలోకసియా (పోలియేజ మొక్కలలో)
	ద్వితీయ బహుమతి:-	
6	సూపరింటెండెంట్ సిలోవర్ హాస్పిటల్, హైదరాబాదు.	కోనికల్ షేప్‌లో ప్రదర్శించిన ఫ్లవరింగ్ మొక్కల గ్రూప్ మరియు కోలియస్. పొట్టి లతు ప్రథమ బహుమతి ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో స్వీట్ సుల్తాన్‌కు ఒక కన్సోలేషన్ బహుమతి
7.	ప్రిన్సిపాల్, గాంధీ మెడికల్ కాలేజి, హైదరాబాదు	పోలియేజ్ మరియు ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో కోలియస్ మరియు ఆంటిర్రినంలకు ద్వితీయ బహుమతి
	ప్రథమ బహుమతి:-	
8.	ఆఫీసర్స్ మెస్, మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఇ ఎం ఇ, ట్రిమల్‌గిరి, సికింద్రాబాదు.	పోలియేజ్‌లో కాక్టి మరియు సక్యులెంట్స్ యొక్క సేకరణ. షడ్ బిగోనియాస్ గెరానియం ఆస్టర్స్. కాలెండులా పోపీస్ మరియు కాక్ ఫ్రూట్.
	ప్రథమ బహుమతి:–	
9	అసిస్టెంట్ అగోనమిస్టు, ఆగ్రికల్చరల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్. రాజేంద్రనగర్ హైదరాబాదు	కోలియస్, ఫ్లాక్స్ మరియు మైరిగోల్డు ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో ఫ్యాన్సీకి ద్వితీయ బహుమతి
10.	అసెంబ్లీ పార్కు, ఎం సి హెచ్ హైదరాబాదు.	పెర్బేనాలో ప్రథమ బహుమతి; మరియు ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో ఆస్టర్‌టియం మరియు నారిగోల్డులకు ద్వితీయ బహుమతి.
11.	అసిస్టెంట్ హార్టికల్చరిస్టు, ఫ్రూట్ రీసెర్చ్‌స్టేషన్, సంగారెడ్డి.	సంస్థలచే ఫ్రూట్స్ యొక్క సేకరణ మరియు బిందాల్‌కు ప్రథమ బహుమతులు కూరగాయల లేటమాటాలకు రెండవ బహుమతి
12	సూపరింటెండెంటు, సెంట్రల్ జైలు, వరంగల్.	సంస్థలచే కూరగాయలు మరియు కాక్టిజీ సేకరణకు ప్రథమ బహుమతి. కూరగాయలలో బీట్‌రూట్ మరియు టర్నిప్‌లకు కన్సోలేషన్ బహుమతులు.
13.	సూపరింటెండెంటు డిస్ట్రిక్టు జైలు, సికింద్రాబాద్.	కూరగాయలలో మూలికోల్ మరియు టమాటాలకు ప్రథమ బహుమతి బిందాల్‌కు ద్వితీయ బహుమతి
14	గవర్నమెంటు జూనియర్ బాయ్స్ స్కూల్, దంపాపేట హైదరాబాదు	కూరగాయలలో రాడిష్‌కు ప్రథమ బహుమతి బిందాల్‌కు కన్సోలేషన్ బహుమతి.
15.	హార్టికల్చరిస్టు, ఆగ్రికల్చరల్ కాలేజి ఆంధ్ర యూనివర్సిటీ, హైదరాబాద్	సంస్థలచే బంగాళాదుంపల సేకరణ బీన్స్ సేకరణలకు రెండు ప్రథమ బహుమతులు. మరియు కూరగాయల సేకరణకు ద్వితీయ బహుమతి
16.	రివర్ ఇంప్రూవ్‌మెంట్ పార్కు, డైరెక్టర్, గవర్నమెంటు గార్డన్స్, హైదరాబాదు	పోలియేజ్ మొక్కలలో క్రోటన్స్‌కు ద్వితీయ బహుమతి
17.	హెడ్‌మిస్ట్రెస్, గవర్నమెంట్ ప్రైమరీస్కూల్, నాంపల్లి, హైదరాబాద్	ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో ఫ్లాక్స్‌కు ద్వితీయ బహుమతి
18	సూపరింటెండెంటు, గవర్నమెంటు హాస్పిటల్, గోల్కొండ హైదరాబాద్	ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో జిన్నియా లినియరిసిక్ ప్రథమ బహుమతి.
19.	సూపరింటెండెంటు, గాంధీ హాస్పిటల్, సికింద్రాబాదు.	ఫ్లవరింగ్ మొక్కల సేకరణలో ఒక ద్వితీయ బహుమతి
20	ఓ. సి. 59 పార్టీ, సర్వే ఆఫ్ ఇండియా. మలక్‌పేట	పొట్టెడ్ మొక్కలలో బిందాలకు ఒక ప్రథమ బహుమతి
21.	ముషీరాబాదు సర్వారీ. ఎం. సి. హెచ్ హైదరాబాదు.	ఫ్లవరింగ్ మొక్కలలో జిన్నాస్పెరమ్‌కు ఒక ప్రథమ బహుమతి.

పోలియేజ్, ఫ్లవర్స్, ఫ్రూట్స్ మరియు వెజిటెబుల్స్ యొక్క బహిరంగ పోటీలో విజేతలు

పోటీదారు	వివరములు
1. సయ్యద్ సక్సెహుస్సేన్ యాఖుత్‌పూర్, హైదరాబాదు.	పోలియేజ్ మొక్కలలో పెంప్స్ మరియు పెంప్‌కు ప్రథమ బహుమతి.
2. శ్రీమతి జెహందర్ సక్సే యాఖుత్‌పూర్, హైదరాబాదు.	డాసీనాలో ప్రథమబహుమతి, పెరన్స్‌లో ద్వితీయ బహుమతి కోలియస్‌లో కన్సోలేషన్ బహుమతి జిన్నియా లినియరిస్ ఇల్లిస్‌లో ద్వితీయ బహుమతి పికిల్స్ అండ్ దట్నీకిలో కన్సోలేషన్ బహుమతి
3. డా॥ హరిశ్చంద్ర, శాంతినగర్, హైదరాబాదు.	కోలియస్ సక్సరియం మరియు ఆంటిర్రినంలో ప్రథమ బహుమతి
4. డా॥ జె. వి జోషి. బంజారాహిల్స్ హైదరాబాదు.	సంస్థలచే ఫ్రూట్స్ యొక్క సేకరణ మరియు బిందాల్‌కు ప్రథమ బహుమతులు కూరగాయల లేటమాటాలకు రెండవ బహుమతి
5. ఎం. ఎ. కాదర్, రాజేంద్రనగర్ హైదరాబాదు.	రోజెస్ మరియు రోజెస్ బడ్ ఫ్లవర్స్‌కు రెండు ద్వితీయ బహుమతులు.
6. కల్నల్ మనోహర్ మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఇ ఎం. ఇ. ట్రిమల్‌గిరి, సికింద్రాబాదు.	ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో ప్రత్యేకగోనియా' ఆస్టర్స్, బడ్ ఫ్లవర్స్‌లో వేజ్‌లో అపురూట మరియు ఫ్రీస్టైల్ డిన్నర్ టేబుల్ అలంకరణ. మరియు ఫ్లోరల్ అలంకరణకు ప్రథమ బహుమతి
7. మేజర్ వి.ఎస్ సింగ్, ఎం.సి ఇ., ఇ.ఎం ఇ కాలేజి, జబల్‌గిరి.	ఫ్లవర్ అన్యుయల్ లో గెరానియం ఫ్లాక్స్, నన్నరియం లార్క్స్‌పూర్. కేండిటఫ్ మారీ గోల్డులకు మరియు కన్నాస్పైక్స్‌కు హాండ్ బాస్కెట్‌లో ఫ్లవర్స్‌ను అమర్చుటకు ద్వితీయ బహుమతులు. మాలీలు మరియు బట్లర్లచే డిన్నర్ టేబుల్ అలంకరణకు ఒక కన్సోలేషన్ బహుమతి.
8 శ్రీ ఎన్. కె నాయర్. హార్టికల్చరిస్టు, సర్వేఆఫ్ ఇండియా ఉప్పల్‌రోడ్ హైదరాబాదు.	ఆస్టర్ మరియు పొపీస్‌లకు ప్రథమ బహుమతులు గెరానియంలో ఒక ప్రథమబహుమతి ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో ఆస్టర్స్ మరియు క్యాలెండులాకు ద్వితీయబహుమతులు
9. శ్రీమతి మిలెనా డ'సౌజా, గన్‌ఫౌండ్రి, హైదరాబాదు	మారిగోల్డులకు ప్రథమబహుమతి. ఫ్లవరింగ్ అన్యుయల్ లో గెర్బెరాకు ద్వితీయబహుమతి
10 మస్తాన్‌సింగ్, అశోక్‌నగర్ హైదరాబాదు	ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో అంటిర్రినం మరియు పొపీస్‌లకు ద్వితీయబహుమతులు.
11 అస్వాల్డు డ'సౌజా, గన్‌ఫౌండ్రి హైదరాబాదు	ఫ్లవరింగ్ అన్యుయల్ లో ఫ్యాన్సీకి ప్రథమ బహుమతి పెటూనియాకు ద్వితీయ బహుమతి.
12. మానర్ ఇంటర్నేషనల్. బోయిగుడా సికింద్రాబాదు	ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో క్యాలండులా మరియు కేండిటఫ్‌కు రెండు ప్రథమబహుమతులు డియాథస్‌కు ద్వితీయ బహుమతి
13. శ్రీ రహీముద్దీన్ ఆగాపూర్, హైదరాబాదు	ఫ్లవరింగ్ అన్యుయల్స్‌లో గెర్బెరాకు ప్రథమబహుమతి మరియు స్వీట్ సల్తాన్‌కు ద్వితీయబహుమతి
14 శ్రీ జి. వి స్వామి, రెడ్‌హిల్స్ హైదరాబాదు	కట్‌ఫ్లవర్స్‌లో కెన్నాస్పైక్స్ మరియు గెర్బెరాకు రెండు ప్రథమబహుమతులు.
15 శ్రీస్వామి తండ్రిపేరు ఆశయ్య, మాలి, పబ్లిక్ గార్డన్, హైదరాబాదు	గార్లాండ్‌కు ఒక ప్రథమ బహుమతి ఆంటిర్రినం మరియు బటన్‌హోల్స్ కట్ ఫ్లవర్స్ మరియు పోరల్ అలంకరణకు రెండు ద్వితీయ బహుమతులు.
16. శ్రీమతి అరుణాబాయి, బేగంపేట హైదరాబాదు	హేండ్ బుకెట్‌కు ప్రథమబహుమతి పేజీలో పుష్పాలంకరణకు ద్వితీయబహుమతి.
17 శ్రీ ఎల్ కె షా. కేరాఫ్ దక్కన్ ఫ్లాంటేషన్ ప్రైవేట్ లిమిటెడ్, ఆనంద నగర్, కుమూరు, నిజామాబాదుజిల్లా	ఫ్రూట్స్‌లో సపోటాలకు మరియు ఇతర సైటస్ ఫ్రూట్స్‌కు రెండు ప్రథమ బహుమతులు
18 డా॥ ఆర్ టి కాక్టి, రామంతపూర్, హైదరాబాద్	లైట్స్ అండ్ లెమన్స్‌కు ప్రథమ బహుమతి, గవాబాస్ మరియు కొబ్బరికాయలకు ద్వితీయ బహుమతులు.
19. ఆర్. సంజీవకుమార్, రామంతపూర్. హైదరాబాద్.	కొబ్బరికాయకు ప్రథమబహుమతి, మిరపకాయలకు ద్వితీయ బహుమతి వంకాయలకు కన్సోలేషన్ బహుమతి
20. శ్రీ ఎస్. సి పటేల్. అరుణ్ గ్రేప్ గార్డెన్ యాపాల్	అనాబేషాహీలో ప్రథమబహుమతి. థామ్సన్ సీడ్‌లెస్‌కు ద్వితీయ బహుమతి.
21. శ్రీ వి నారాయణరావు నారాయణపేట మహబూబ్‌నగర్‌జిల్లా.	కూరగాయలలో క్యాబేజీకి ప్రథమ బహుమతి. క్యాలిఫ్లవర్‌కు ద్వితీయ బహుమతి
22 శ్రీ కె సీతారాంసింగ్. ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాదు.	కూరగాయలలో క్యాలిఫ్లవర్ క్యారెట్, క్యాప్సికంకు ప్రథమ బహుమతి క్యాబేజీకి ద్వితీయ బహుమతి టర్నిప్‌కు కన్సోలేషన్ బహుమతి
23 శ్రీ వి. వి శాంతారావు, అల్వాల్ సికింద్రాబాదు.	కూరగాయలలో మూలికోల్ మరియు రాడిష్‌లకు ప్రథమ బహుమతులు. బీట్‌రూట్‌కు ద్వితీయ బహుమతి
24 శ్రీ ఎం. గోపాల్‌రెడ్డి గుడ్డిమల్లాపూర్ హైదరాబాదు.	బీట్‌రూట్‌కు ప్రథమ బహుమతి. రాడిష్‌కు ద్వితీయ బహుమతి
25. శ్రీ వి మల్లారెడ్డి, ఉప్పుగూడ కాలని హైదరాబాదు.	మిరపకాయలలో ప్రథమబహుమతి. బీన్స్ సేకరణలో ద్వితీయ బహుమతి.
26. శ్రీ సి ఆర్ సుబ్రహ్మణ్యం, సూర్యనగర్‌కాలనీ హైదరాబాదు.	పొట్టెడ్ మొక్కలలో వంకాయలకు ప్రథమ బహుమతి, కూరగాయలలో వంకాయ ఒక కన్సోలేషన్ బహుమతి.
27 శ్రీ ఇ నరసింహ, మలక్‌పేట, హైదరాబాదు.	జిన్నియా లిలియరిస్ మరియు క్యాబేజీకి ప్రథమ బహుమతులు, మూలికోల్‌కు ద్వితీయ బహుమతి.
28. శ్రీ ఎస్.కె మూడ్, విజయనగర్ కాలనీ హైదరాబాదు.	జాస్మిన్ అండ్ జెల్లీసీకు ప్రథమ బహుమతులు పిల్స్ చమాబీస్, పర్‌బతులకు ద్వితీయ బహుమతులు.
29. శ్రీ హబీబుల్లా ఆగాపుర హైదరాబాద్.	పోలియోజ్ మొక్కల క్రోటన్స్‌లో మొదటి బహుమతి
30 శ్రీ తహిర్‌పాషా, ఆగాపుర, హైదరాబాద్	పోలియోజ మొక్కల డిఫెన్‌బచియాలో మొదటి బహుమతి.
31. శ్రీ మహమ్మద్ కరీమ్, చంచల్‌గూడ, హైదరాబాద్.	కోలియాటిలో రెండవ బహుమతి
32. మీర్ అబిద్‌అలీ, రెడ్ హిల్స్.	కక్టి అండ్ సక్యులెంట్స్‌లో మొదటి బహుమతి.
33. శ్రీ అనిస్ అబిద్‌అలీ రెడ్‌హిల్స్, హైదరాబాద్.	కక్టి అండ్ సక్యులెంట్స్‌లో రెండవ బహుమతి
34 శ్రీ మహబూబ్ అలీ సూపర్‌వైజర్. గవర్నమెంట్ గార్డెన్స్:	కక్టి అండ్ సక్యులెంట్స్‌లో కన్సోలేషన్ బహుమతి.
35 మురిన, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్:	అన్యువల్స్ ఫ్లవరింగ్‌లో పోలక్స్‌లో మొదటి బహుమతి.
36 శ్రీ ఎస్. నరసింహ, బజార్‌ఘాట్, హైదరాబాద్:	లార్క్స్‌పూర్‌లో మొదటి బహుమతి,
37. శ్రీ పద్మారావు, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్:	పాన్సీలో రెండవ బహుమతి
38 ఫ్రెస్టెడ్ డిఫౌజ గన్‌ఫౌండ్రి హైదరాబాద్:	డియాంథస్‌లో మొదటి బహుమతి.
39. శ్రీ మహమ్మద్ కరీమ్ చంచల్‌గూడ, హైదరాబాద్:	కానికల్ సమూహాలో ప్రదర్శించిన పుష్పముల మొక్కల గ్రూపులో కన్సోలేషన్ బహుమతి
40. శ్రీమతి అన్‌జాన్ ఆలా, కోఠీబిట్ట హైదరాబాద్:	బోగెన్స్ వెలియాన్ సేకరణలో కన్సోలేషన్ బహుమతి
41. శ్రీ ఎమ్.జి నారాయణకర్: ఎ.వి ఎమ్. పాలం గగన్‌పహాడ్ హైదరాబాద్	కట్‌ఫ్లవర్ గులాబీలో మొదటిబహుమతి.
42. శ్రీ దనంజయ కిరణోని, అబిడ్ రోడ్	" " రెండవ బహుమతి
43. కుమారి. స్మితామనేర్‌కర్ బహదూర్‌పుర, హైదరాబాద్	" " కన్సోలేషన్ బహుమతి
44. శ్రీ వజీద్‌హుసేన్. ఆగాపూర్. హైదరాబాద్.	కట్‌ఫ్లవర్స్‌లో అంథూరియమ్స్‌లో మొదటి బహుమతి
45 శ్రీ భూమయ్య తండ్రి: యెల్లయ్య మాలి, పబ్లిక్‌గార్డెన్	హ్యాండ్‌బేస్కెట్‌లో రెండవ బహుమతి
46. శ్రీమతి ప్రభావతి, ప్రేమ్‌దాస్: నారాయణగూడ హైదరాబాద్.	బాస్‌లో పూల అమర్చుటలో రెండవ బహుమతి.
47. శ్రీమతి. కిరణ్‌బాధాని, బేగంపేట హైదరాబాద్:	" " కన్సోలేషన్ బహుమతి
48 శ్రీమతి బానూతహిరా "గ్రీన్‌వ్యూ" శాంతినగర్ హైదరాబాద్	హ్యాండ్ బాస్కెట్‌లో పూల అమర్చుటలో మొదటి బహుమతి
49. శ్రీ బాబామొయినుద్దీన్ సయీద్: అలీగూడ. హైదరాబాద్	పూలదండలో రెండవబహుమతి.
50 శ్రీ సిద్దిఖి అహమద్: పీల్డు అసిస్టెంట్: హార్టికల్చరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హైదరాబాద్	బటన్‌హోల్స్‌లో మొదటిబహుమతి.
51 శ్రీమతి కల్నల్ మనోహర్: సికింద్రాబాద్	శ్రీలంక డిన్నర్‌టేబుల్ అలంకరణలో మొదటి బహుమతి
52. శ్రీమతి అహ్మద్ మాసాబ్‌టాంక్ హైదరాబాద్	శ్రీలంక డిన్నర్‌టేబుల్ అలంకరణలో ద్వితీయ బహుమతి
53 శ్రీ పి.విలిరెడ్డి రెడ్‌హిల్స్ హైదరాదు.	లైమ్స్ అండ్ లెమన్స్‌లో ద్వితీయ బహుమతి
54 శ్రీమతి తారాదేవి సాహువాల అగ్రికల్చర్ ఫారం, చిల్కూరు వికారాబాద్ రోడ్	లైమ్స్ అండ్ లెమన్స్‌లో ద్వితీయ బహుమతి.
55 ఫర్‌హాసిబిన్ అబ్దుల్లా బార్కస్. హైదరాదు	గ్యాబాస్‌లో ప్రథమబహుమతి.
56 శ్రీ ఎం ఎల్ గుప్తా, ఆంధ్రా ఫ్లోరిమిల్స్ హైదరాబాదు.	గ్యాబాస్‌లో ద్వితీయ బహుమతి
57 శ్రీ టి వి రామకృష్ణారావు. రాజేంద్రనగర్ హైదరాబాదు	నపోటాలో ద్వితీయ బహుమతి
58. శ్రీ జి. కృష్ణా, నారాయణగూడ. హైదరాబాదు	నపోటాలో ద్వితీయ బహుమతి
59. మహ్మద్ అఖర్‌హుస్సేన్ సైదాబాదు హైదరాబాదు	పోమ్‌గ్రానేటులో ప్రథమ బహుమతి.
60 ఆదిరాజయ్య, హింగ్‌పూర్, అనంతపురం జిల్లా.	టొప్పానలో ప్రథమ బహుమతి
61. వినోద్‌కుమార్. కోట్ల అలీజ. హైదరాబాదు.	టొప్పానలో ద్వితీయ బహుమతి.
62. ఎం. కన్నారెడ్డి గుంటూరు.	అరటిలో ప్రథమబహుమతి.
63. శ్రీ బతం రంగారావు, మొగల్తూరు జిల్లాకు వ. గో. జిలా.	కొబ్బరికాయలో ద్వితీయ బహుమతి
64 పేంచర్‌దాంచర్‌దాత గొల్ల వల్లి. షంషాబాదు హైదరాబాదు.	అనాబ్‌షాహీ ద్రాక్షలో ద్వితీయబహుమతి.
65 శ్రీ రాంచంద్, హుస్‌మండి సికింద్రాబాదు.	అనాబ్‌షాహీ ద్రాక్షలో ద్వితీయ బహుమతి
66 శ్రీ ఎం. జి కారియా. యమిజాల హైదరాబాదు.	అనాబ్ షాహీ ద్రాక్షలో ద్వితీయ బహుమతి
67. శ్రీ రాధాకృష్ణ, వికారాబాదురోడ్డు	గింజలు లేని థాంప్సన్ ద్రాక్షలో ప్రథమ బహుమతి
68 శ్రీ ఎ. సత్యనారాయణరాజు. కొంపెల్లి. హైదరాబాదు	గింజలు లేని థాంప్సన్ ద్రాక్షలో కన్సోలేషన్ బహుమతి.
69. శ్రీ దావద జి ఎం కందిగూడ, హైదరాబాదు	ఇతర ద్రాక్షలలో ప్రథమ బహుమతి,
70 మనోహర్‌లాల్ గుప్తా బెర్వాన్, హైదరాబాదు.	ఇతర ద్రాక్షలలో ద్వితీయ బహుమతి
71 శ్రీ ఎం ఎల్.గుప్తా సాహువాల గ్రేప్ గార్డెన్, చిల్కూరు	ఇతర ద్రాక్షలలో ద్వితీయ బహుమతి
72. శ్రీ రాధాకృష్ణ, వికారాబాదురోడ్డు	ద్రాక్షల ఎంపికలో ఒక కన్సోలేషన్ బహుమతి
73 శ్రీమతి బి. కె శేషు. మారెడ్‌పల్లి సికింద్రాబాదు.	పళములలో రామాఫలానికి ద్వితీయ బహుమతి
74 శ్రీ దశరథ్‌సింగ్ కాచిగూడ. హైదరాబాద్:	నాల్‌బోల్‌లో రెండవ బహుమతి
75. శ్రీ బి గుబ్బారెడ్డి గుంటూరుజిల్లా	ముల్లంగిలో కన్సోలేషన్ బహుమతి
76 శ్రీ ఎమ్. రామ్‌రెడ్డి గుడ్డిమల్లాపూర్ హైదరాబాద్	క్యారెట్‌లో రెండవ బహుమతి.
77. శ్రీమతి ఉమాజనార్దన్‌లాలాగూడ.	క్యారెట్‌లో కన్సోలేషన్ బహుమతి.
78. శ్రీ జి రామ్‌రెడ్డి తొలారం	ఆలుగడ్డలలో మొదటి బహుమతి
79. శ్రీ జి.శంకర్‌రెడ్డి తొలారం	ఆలుగడ్డలలో రెండవ బహుమతి.
80. శ్రీ కె. మల్లారెడ్డి బాలాపూర్ గ్రామం	ఆలుగడ్డలలో కన్సోలేషన్ బహుమతి.
81. శ్రీ కె.వెంకటప్పయ్య రొయ్యూరు కృష్ణాజిల్లా	గుమ్మడి సేకరణలో ప్రథమ బహుమతి.
82 శ్రీ వి.పండిట్‌రావు రామంతపూర్ హైదరాబాద్	గుమ్మడి సేకరణలో రెండవ బహుమతి
83. శ్రీ వి. నారాయణరెడ్డి గుంటూరు జిల్లా	గుమ్మడి సేకరణలో కన్సోలేషన్ బహుమతి
84. కుమారి ఇష్రత్‌బాను మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్	బీన్స్ సేకరణలో మొదటి బహుమతి
85 శ్రీ ఎస్ గోపాల్ రావు, కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా	బీన్స్ సేకరణలో కన్సోలేషన్ బహుమతి.
86 శ్రీ కటారి రామమోహన్‌రావు రాజమండ్రి	వంగలో ప్రథమబహుమతి.
87. శ్రీ యెల్లయ్యయాదవ్, కోమ్‌వల్లి	వంగలో రెండవబహుమతి.
88. శ్రీ కె.మల్లికార్జునరావు, రొయ్యూరు కృష్ణాజిలా.	వంగలో ప్రత్యేక బహుమతి.
89. శ్రీ వి. శ్రీనివాసరావు పువాదిపాడు కృష్ణాజిల్లా.	వంగలో ప్రత్యేక బహుమతి.
90. శ్రీ ఎ గోపాలకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి కాకినాడ	టమాటాలలో కన్సోలేషన్ బహుమతి.
91. శ్రీ ఎ గోపాలకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి కాకినాడ	మిర్చిలో ప్రథమ బహుమతి.
92. శ్రీ వి విశ్వేశ్వరరాజు, గగన్ మహల్, హైదరాబాద్.	మిర్చిలో కన్సోలేషన్ బహుమతి,
93. ఎస్. మత్యాలు, సికింద్రాబాద్, (పాత బోయిగూడ).	ఉల్లిగడ్డలో కన్సోలేషన్ బహుమతి.
94. శ్రీ గోపాల్‌రెడ్డి, ఉప్పల్.	పొట్ల వంటలో కన్సోలేషన్ బహుమతి.
95. శ్రీ సి. నాగిరెడ్డి, అల్వాల్.	కాప్సికంలో రెండవ బహుమతి.
96. శ్రీ ఐ. సీతారామరాజు, జల్లి కాకినాడ: టి. పి. గూడెం: వయా, వెలిందగండి: పశ్చిమ గోదావరి జిల్లా.	యామ్స్‌లో ప్రథమబహుమతి.
97 శ్రీ నంద్యాల రామరాజు, గణపవరం జిల్లాకు పశ్చిమ గోదావరి జిల్లా.	యామ్స్‌లో రెండవ బహుమతి
98. శ్రీ బి. వి. రమణమూర్తి. వంజాగుట్ట హైదరాబాద్.	యామ్స్‌లో కన్సోలేషన్ బహుమతి
99. శ్రీమతి ఇ. లక్ష్మమ్మ మలక్‌పేట హైదరాబాద్	కుండి మొక్కలుంబాల్-బోల్‌లో మొదటి బహుమతి.
100. శ్రీమతి సి. వి. జమునారాణి బహదూర్‌పురకాలనీ. హైదరాబాద్.	జామ్స్‌లో మొదటి బహుమతి.
101. శ్రీమతి ఇఫ్‌రేజాద్. జహాన్ బేగం పరేమంజిల్ పరేసులాన్ లేన్ హైదరాబాద్.	జామ్స్‌లో రెండవ బహుమతి
102. సయ్యద్ ముకరం మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్	జామ్స్‌లో రెండవ బహుమతి
103 శ్రీమతి వి. కృష్ణవేణి. ఉప్పుగూడ కాలనీ, హైదరాబాద్	ఊరగాయలు, పచ్చళ్ళలో మొదటి బహుమతి.
104. శ్రీమతి సంతోష్ నూరి, విజయనగర్ కాలనీ. హైదరాబాద్.	ఊరగాయలు, పచ్చళ్ళలో రెండవ బహుమతి
105. శ్రీమతి వై. విజయలక్ష్మి యులారెడ్డిగూడ హైదరాబాద్.	ఊరగాయాలు పచ్చళ్ళలో కన్సోలేషన్ బహుమతి.
106 శ్రీమతి వి. విల్సో. ఓ. కంగ, బోగ్గులకుంట హైదరాబాద్	షర్బతులో మొదటి బహుమతి.

ఉద్యానవనములు

ప్రజలచే నిర్వహించబడిన ఉద్యానవనములు (చిన్నవి)

1. డాక్టర్: వి సత్యనారాయణరావు ఈస్ట్ మారేడపల్లి:- మొదటి బహుమతి
2. శ్రీ హరిప్రసాద్ బద్రుక తోలిచౌక్— రెండవ బహుమతి
3. డాక్టర్: హరిశ్చంద్ర శాంతినగర్— రెండవ బహుమతి
4. శ్రీ మస్తాన్ సింగ్ అశోక్‌నగర్— కన్సోలేషన్ బహుమతి

ప్రజలచే నిర్వహించబడిన ఉద్యానవనములు (మధ్యతరహా)

5 శ్రీమతి: టి లక్ష్మీనరోజిని హిమాయత్‌నగర్— మొదటి బహుమతి
6 డాక్టర్: శ్రీమతి ఓబుల్‌రెడ్డి, మలక్‌పేట— రెండవ బహుమతి

ప్రజలచే నిర్వహించబడిన ఉద్యానవనములు (భారీవి)

7. శ్రీ ఏ పి సంధ్యా. హిమాయత్‌నగర్— మొదటి బహుమతి
8 శ్రీమతి: టి ఊర్మిళారెడ్డి బోయిగూడ— రెండవ బహుమతి

రక్షణశాఖ నిర్వహించిన ఉద్యానవనములు

9 ఆఫీసర్స్‌యెస్: ఇ ఎమ్ ఇ సెంటర్. తిర్మలగిరి—మొదటి బహుమతి
10 ఆఫీసర్స్‌మెస్: ఏ ఇ. సి సెంటర్ .. —రెండవ బహుమతి

ప్రభుత్వ సంస్థలచే నిర్వహించబడిన ఉద్యానవనములు

11. డైరెక్టర్: గవర్నమెంట్ గార్డెన్స్ - (సరోజినీ)— మొదటి బహుమతి
12. లేక్‌వ్యూగెస్ట్‌హౌస్: రాజభవన్ రోడ్— రెండవ బహుమతి

ప్రభుత్వేతర సంస్థలచే నిర్వహించిన ఉద్యానవనములు

13. అసిస్టెంట్ ఏగ్రోనమిస్ట్. రాజేంద్రనగర్: (కిద్వాయ్‌కాలెజ్) మొదటి బహుమతి
14 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (నవ్‌బత్‌పహాడ్) మొదటిబహుమతి అసిస్టెంట్: ఏగ్రోనమిస్ట్. ఏ ఆర్. ఐ. రాజేంద్రనగర్. హార్టికల్చర్ గార్డెన్ — రెండవ బహుమతి

కర్మాగారాలచే నిర్వహించబడిన ఉద్యానవనములు

15 హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్: బాలానగర్. హైదరాబాద్— మొదటి బహుమతి
16 మెనర్స్: షాలీమార్ పిన్కట్స్ ఫ్యాక్టరీ లిమిటెడ్: ఉప్పల్ హైదరాబాద్—రెండవ బహుమతి

ట్రాఫిక్ ఐల్యాండ్స్

17 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్: (అసెంబ్లీహాల్ ఎదుట) — మొదటి బహుమతి
18 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్: (బర్కత్‌పుర) —రెండవ బహుమతి

విద్యాసంస్థలచే నిర్వహించబడిన ఉద్యానవనములు

19. ప్రిన్సిపాల్: ఎడ్యుస్ట్రేటిప్ స్టాఫ్ ఇండియా వెల్లావిస్తా— మొదటిబహుమతి
20. ప్రిన్సిపాల్ ఉస్మానియా మెడికల్ కాలేజ్ కోఠి —రెండవ బహుమతి

సినిమాథియేటర్లచే నిర్వహించబడిన ఉద్యానవనములు

21: మేనేజర్: వెంకటేశ్వర థియేటర్-నారాయణగూడ— మొదటి బహుమతి
22 మేనేజర్: శాంతి థియేటర్ నారాయణగూడ— రెండవ బహుమతి

సంస్థలచే నిర్వహించబడిన రూఫ్ గార్డెన్స్

23. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్. గన్‌ఫౌండ్రి — మొదటి బహుమతి
24 మేనర్స్: తాజ్‌మహల్ హోటల్ ఆక్టర్స్: కింగ్‌కోఠిరోడ్ — రెండవ బహుమతి

ప్రజలచే నిర్వహించబడిన రూఫ్ గార్డెన్స్

25 మిలేమిడ: సొజ గన్‌ఫౌండ్రి — మొదటి బహుమతి

ప్రభుత్వ ఆస్పత్రులచే ని

అస్సాం సర్కిల్‌లో తంతితపాలా సర్వీసులు పునః ప్రారంభం

షిల్లాంగ్, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

అస్సాం సర్కిల్‌లోని తంతితపాలా శాఖ సిబ్బంది ఐదు రోజులుగా ఉరవుతున్న సమ్మెను గత రాత్రి విరమించారు అస్సాం సర్కిల్‌లో అస్సాం నాగాలాండ్ మేఘాలయ మణిపూర్, త్రిపుర, ఈశాన్య సరిహద్దు ప్రాంతం ఉన్నాయి

తంతితపాలా శాఖ ఉద్యోగుల సమస్యా సలహాను పురస్కరించుకొని ఈ సమ్మె విరమణ జరిగింది. నేటినుండి ఈసర్కిల్‌లోన అన్ని తంతితపాలా టెలిఫోన్ కార్యాలయాలు పనిచేస్తున్నాయి.

మంచిర్యాల ఎ. సి, సి పారితోషిక వివాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

ఆదిలాబాదుజిల్లా, మంచిర్యాలలోని ఎ.సి.సి యూజమాన్యానికి, అక్కడి ఉద్యోగి శ్రీ టి. యాదగిరికిమధ్య ఏర్పడిన పారితోషిక వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని కార్మికన్యాయస్థానానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యుచ్ఛక్తిబోర్డు

వరంగల్, కరీంనగర్, ఖమ్మం మరియు నల్లగొండ జిల్లాలలో విద్యుచ్ఛక్తి వాడకం దార్లకు నోటీసు

విద్యుచ్ఛక్తి వాడకందార్లు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలవారు తమ విద్యుచ్ఛక్తి వాడకం బిల్లులను వీల్లు సిబ్బంది అనగా హెల్పర్లు, లైన్‌మెన్ మున్నగు వారికి చెల్లించుటకు అలవాటుపడి యున్నారని మాకు తెలియవచ్చినది అపీల్లు సిబ్బంది వారు అట్టి డబ్బును ఆయా ఎలక్ట్రికల్ రెవెన్యూ ఆఫీసులలో డివిజనల్ ఆదేశములు వారి యనుమతికి మాత్రమే చెల్లించుచున్నారు ఇందు మూలముగా విశదీకరించడమే మగా మా డిపార్టుమెంటు బిల్లు కలెక్టర్లు మాత్రమే బిల్లుల మొత్తాలను స్వీకరించుటకు హక్కుదారులు వీరు బిల్లు వెంబడుగల రశీదును డివ్యూటి చీఫ్ అకౌంటెంటు యొక్క ఫెసిమిల్ నంబరు, ఆయా తేదీలలో తమ సంతకములతో జారీచేస్తారు కావున విద్యుత్ వాడకదారులు బిల్లు మొత్తాలు బిల్లు కలెక్టర్లకు మాత్రమే చెల్లించి అధికార యుక్తమైన రశీదును పొందవలెను అట్లు చెల్లించలేని పక్షంలో అట్టి మొత్తాలను ఆయా డివ్యూటి చీఫ్ అకౌంటెంట్లకు చెక్కు డిమాండు డ్రాఫ్టు లేక మని యార్డర్లద్వారా తమ స్వంత ఖర్చులతో పంపవలెను.

ఎట్టి పరిస్థితులలోనూ తమ బిల్లుల మొత్తాలను వీల్లు సిబ్బందికి చెల్లించకూడదు. ఆ విధముగా అనధికారికంగా చెల్లించినచో వాడకందారులే బాధ్యత వహించవలసి యుండును. అట్టి చెల్లింపులకు సంబంధించి విద్యుచ్ఛక్తి బోర్డు ఎట్టి బాధ్యత వహించదు.

(సం॥ ఆర్. ఎల్. కిషన్)
సూపరింటెండింగ్ ఇంజనీర్
ఆపరేషన్ సర్కిల్, వరంగల్

"భారత, పాకిస్తాన్లమధ్య వివాదాల శాంతియుత పరిష్కారం సాధ్యమే"

మారిషస్ ప్రధాని రాంగులామ్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (యుఎన్‌ఐ)

భారత పాకిస్తాన్లమధ్య గల అన్ని సమస్యలకూ తగాదాలకూ, సవ్యమూ, న్యాయమూ అయిన పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నానని పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ అన్నారని పాకిస్తాన్ రేడియో నేడు తెలియజేసింది.

మారిషస్ ప్రధాని శ్రీ శివసాగర్ రాంగులామ్ 6 దినాల పాకిస్తాన్ సందర్శన అనంతరం ఇరుదేశాల నాయకులూ, చేసిన సంయుక్త ప్రకటనలో యాహ్యాఖాన్ తన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

భారత పాకిస్తాన మధ్య సమస్యలు ప్రశాంతంగా పరిష్కార మౌతాయని ఆశిస్తున్నానని శ్రీరామ్ గులామ్ చెప్పారు.

పాకిస్తాన్ మారిషస్‌ల మధ్య సంబంధాలపై ఇరుదేశాల నాయకులూ సంతృప్తిని వ్యక్తంచేశారు

అంతర్జాతీయంగా ఉన్న ఉద్రిక్త వాతావరణాన్ని తొలగించివేయాలనివారా సంయుక్త ప్రకటనలో కోరారు.

నగరంలో నేడు

సాయంత్రం 6 గంటలకు వల్లిక్ గార్డెన్సులోని జూబిలీహాలులో డాక్టర్ జాకీర్ హుసేన్ జయంత్యుత్సవానికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాల్‌రావు ఎక్బోటే ప్రసంగోత్సవం నేస్తారు

సాయంత్రం 5-30 గంటలకు ఖైరతాబాద్‌లోని ఇంజనీర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో "అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలకు సంబంధించిన పటాలు" అనే అంశంపై భారత సర్వేశాఖ సూపరింటెండెంటు సర్వేయర్ శ్రీ జి ఎస్. కుమార్ ప్రసంగించిస్తారు. సర్వేశాఖ సీనియర్ డైరెక్టర్ కల్నల్ ఎస్. కె సేన్ అధ్యక్షత వహిస్తారు.

సాయంత్రం 6గంటలకు చిరకలగూడలోని దక్షిణమధ్య రైల్వే సిబ్బంది సంఘ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

సాయంత్రం 6గంటలకు వల్లిక్‌గార్డెన్స్ సమీపంలో విశాల హైదరాబాద్ ఇంటి నగరాల టాక్సిడ్రైవర్ల సహకారసంఘం ఆధ్వర్యాన ఏర్పాటయ్యేసభలో అద్దెకాను గోలుపై టాక్సీకార్ల వంపిణీ పథకానికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం చేస్తారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యదర్శి కోశాధికారి శ్రీ కె. డి. పాండిత్య అధ్యక్షత వహిస్తారు.

సాయంత్రం 6-30 గంటలకు నికింద రాబాద్‌లోని కీస్ హైస్కూల్ ఆవరణలో "సౌందర్య లహరి" అనే అంశంపై మదురకి చెందిన శ్రీమతి శివానంద విజయలక్ష్మి ప్రసంగిస్తారు

ఉదయం 8-9 సాయంత్రం 8, 9-30 గంటలకునిద్దియంబర్ బజార్‌లోని బాపెట్ భవన్‌లో వరమనంత్ నర్సరుబాబా పోమవార్ జి మహరాజ్ ఆధ్యాత్మికోపన్యాసాలిస్తారు.

సాయంత్రం 6గంటలకు నారాయణగూడ వై.ఎం.సి.ఎ. హాలులో స్టూల్ ఆఫ్ పాలిటిక్స్ వార్షికోత్సవం జరుగుతుంది

సాయంత్రం 6గంటలకు బొలారంలో బ్రహ్మశ్రీ సంజీవి భాగవతార్ ఆధ్వర్యాన భజన కార్యక్రమాలు కొనసాగుతాయి.

ఉదయం 6గంటలకు మెట్టుగూడలో నందీశ్వర దేవాలయంలో దేవతా ప్రతిష్ఠ జరుగుతుంది.

వరంగల్‌లో లా కాలేజి ఏర్పాటుకై నిరవధిక నిరాహార దీక్ష

హైదరాబాదు, ఫిబ్రవరి 7 (యుఎన్‌ఐ)

మార్చి 10వ తేదీ లోగా వరంగల్‌లో లా కాలేజి స్థాపన గురించి ప్రకటన చెయ్యకపోయినట్లయితే ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నివాస గృహంముందు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించగలనని వరంగల్ విద్యార్థి నాయకుడు శ్రీ టి సిద్ధులు నేడు ప్రకటించారు.

పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీకి షీత్యే రాజీనామా

బొంబాయి, ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ)

బొంబాయి శాసన సభ్యుడు శ్రీ ఎ. వి. షీత్యే పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీకి రాజీనామా చేసి అధికార కాంగ్రెస్‌లో చేరారు

స్పీకర్ శ్రీ టి ఎస్. బర్వెకి తన రాజీనామాను అందజేశానని శ్రీ షీత్యే పత్రికా ప్రతినిధులకు చెప్పారు

గత సాధారణ ఎన్నికలలో తాను వి. డబ్ల్యు. పి. టిక్కట్టుపై శాసనసభకు ఎన్నికైనందువల్ల ఈ సమయంలో శాసనసభకు ఎన్నికైనందువల్ల ఈ సమయంలో శాసనసభకు ఎన్నికైనందువల్ల ఈ సమయంలో శాసనసభకు ఎన్నికైనందువల్ల ఈ సమయంలో శాసనసభ్యత్వానికి రాజీనామా చెయటం ఉచితమని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

వి. డబ్ల్యు. పి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్, డి. పాటిల్‌కుకూడా ఆయన రాజీనామా పత్రాన్ని పంపారు

బొంబాయి విధానసభలో ఉన్న ఒకే ఒక అంధ శాసన సభ్యుడు శ్రీ షీత్యే.

గాంధీభవన్‌లో "కురుక్షేత్రం" నాటక ప్రదర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 7

గాంధీభవన్ హాలులో ప్రగతి అర్ట్స్, హైద్రాబాదువారిఆధ్వర్యాన "కురుక్షేత్రం" అనే పౌరాణిక నాటక ప్రదర్శన గత రాత్రి జరిగింది.

జీవిత తొలిదశలో దురదృష్టవశాత్తు అంధత్వం పొందిన స్థానిక రంగస్థల నటుడు శ్రీ ఎన్ ఎస్. వి సుబ్బారావు కుటుంబ సహాయార్థం ఈ నాటక ప్రదర్శన ఏర్పాటు చేసారు.

శ్రీకృష్ణ భూమికను శ్రీయుతులుతులసీదాసు, టి శ్రీనివాసరావు, సి హెచ్. సుబ్బారావు పోషించారు వీరు ముగ్గురు ఔత్సాహిక నటులే అద్వితీయమైన గానాలాపంతో ప్రేక్షకులను ముగ్ధులను చేసారు శ్రీ టి. శ్రీనివాసరావు తమ నటనాసామర్థ్యానికి సంగీతంతోడించి ఆనందపరవశులను చేసారు. శ్రీ సి. హెచ్. సుబ్బారావు ధరించినపాత్రకు మెరుగులు దిద్దుకుంటూ నటించారు. శ్రీ తులసీదాసు

ధర్మరాజు పాత్రధరించిన ఔత్సాహిక నటుడు శ్రీ ఎస్ రాజేశ్వరరావు "అద్దంకి" వారిని జ్ఞాపకముతెస్తూ ఔత్సాహిక నటులలోకూడా ఇంతటివారున్నారా! అనిపించారు. భీముడుగా శ్రీ నూరంపూడి ప్రసాదరావు తమ సహజనటనా చాతుర్యాన్నిప్రదర్శించి సహజాభినేత అనిపించుకున్నారు. నకుల సహదేవులుగా శ్రీ పోలాసుబ్బారావు ఎంత ఔత్సాహికనటులైనమరికొంతసాధన చేస్తే రాణించడానికి వీలుఉంటుందేమోఅనిపిస్తుంది శ్రీ త్రిమూర్తి, సహదేవ, చిత్రర్ణ, అభిమన్యు పాత్రలు ధరించారు సత్యగౌరవాని, ధరించిన భూమిక ఔచిత్యాన్ని అడుగడుగునా జ్ఞాపకం చేసుకుంటూ కళాసేవచేస్తే వృత్తినటులనుకూడా మించిపోయే అవకాశాలు స్ఫుటంగా కన్పిస్తూ ఉంటాయి వీరిలో.

ధృతరాష్ట్ర భూమికను అంధనటుడు శ్రీ ఎన్. ఎస్. వి సుబ్బారావు పోషించి చక్కటి సంగీతం వినిపించారు

దుర్యోధనుడుగా శ్రీ కందాళ. కర్ణుడుగా శ్రీ రాజమన్నార్ అతి సహజంగా ధరించిన పాత్రలను అర్థం చేసుకుని నటించారు.

శ్రీ పాత్రలకు మగవారలే గత్యంతరం అనుకునే రోజులు గతించిపోయాయి. శ్రీ కర్ణ ధరించిన దొవది భూమికను ఆడవారిచేతనే వేయిస్తే కొంత రిసాభానిగ్గేది

అశ్వత్థామ, భీష్ముడు, ద్రోణుడు కరందకుడు భూమికలకు ధరించిన శ్రీ వి నాగేశ్వరరావు, శ్రీ పి రామచంద్రరావు, శ్రీ వి సుబ్బారావు, ఎ కుమారస్వామి ప్రభృతులు కొంత 'ఆంబినేషన్' చూపుకుంటూ ముందంజవేస్తూ పోతే ఇంకా బాగుంటుంది.

అర్జున పాత్రలు శ్రీ శాస్త్రి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం పోషించారు. ఇద్దరూ గానామృతం చిలకరించి మెప్పించగల సమర్థులే.

అయినా టింపర్క్ మొత్తం నాటక ప్రదర్శనకు అవసరమే అనిపిస్తుంది.

గోధుమ పంటలో రాష్ట్రమంతటిలో మెదక్‌కు అగ్రస్థానం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

మెదక్‌జిల్లా జహీరాబాదు వంటాయతీ సమితిలో యు ఏ. 301, ఆర్. ఆర్. 21. కల్యాణ్ పొనావటి అధిక దిగుబడి గోధుమ విత్తనాలను 1540 ఎకరాలలో సేద్యం చేయడం ద్వారా జిల్లాలోనేగాక రాష్ట్రంలోనే అగ్రస్థానాన్ని ఆక్రమించింది జిల్లాలో 8144 ఎకరాలలో యీ పంట వేశారు ఒక్క మాలచలమ్ గ్రామంలోనే రెండు వందల ఎకరాలలో యీ పంట వేశారు

వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం ఇటీవల మాలచలమ్ గ్రామంలోని గోధుమ క్షేత్రాలను సందర్శించి అధిక దిగుబడి రకాలను సేద్యంచేసిన రైతుల కృషిని ప్రశంసిస్తూ వ్యవసాయ విప్లవం ద్వారా సుఖసంపదలను సాధించే కృషిలో యిదొక గణనీయమైన మెట్టని అన్నారు.

రైతులతో చర్చలు జరుపుతున్న సందర్భంలో లభ్యమయ్యే పరిమితమైన నీటి వనరులను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పుతూ వివిధ మార్గాలను రైతులకు సూచించారు. కొత్తగా అమలులోకి తెచ్చే విపరీతాల వంగడాలకు బాటి ఉపయుక్తతను సిరూపించుకోడానికి తగిన సమయం యివ్వాలనిఆయన సలహా ఇచ్చారు.

తపాలాశాఖ ఇంజనీరు లంచం తీసుకున్నట్టు అభియోగం దాఖలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7

కొతఢిల్లీలో తంతితపాలా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒకరు లూధియానాకు చెందిన విద్యుత్పరికరాల సంస్థ నుండి లంచం అంగీకరించారని కేంద్ర నేరపరిశోధన వ్యవహారాల కేంద్ర న్యాయస్థానంలో అభియోగం దాఖలు చేసింది

ఏడాదిలో మూడు ఊళ్లలో ఉన్న తంతితపాలా శాఖ కార్యాలయాలలో విద్యుత్ దీపాలు, పంకాలు మొదలైనవి ఏర్పాటు చేసిన లూధియానా సంస్థకు రూ. 2,781లు చెల్లించి ఒక బిల్లును ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆమోదించి, ఆ బిల్లుకు సంతకం చేయవలసి ఉంది. ఆయన సంతకం అయిన తర్వాత మాత్రమే ఆమొత్తాన్ని ఆ సంస్థకు చెల్లిస్తుంది కాని ఈ ఇంజనీరు ఇందుకుగాను అదనపు ఇయ్యవలసిందని పట్టుబట్టి పట్టు ఆరోపించడం జరిగింది ఆ లూధియానా సంస్థ జీతినిధి నుంచి నూరు రూపాయలను తీసుకుంటూ ఉండగా, నేర పరిశోధన వ్యవహారాల కేంద్ర సంస్థ అధికారులు ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును పట్టుకున్నారు. ఈ సంఘటన గత సంవత్సరం జరిగింది

ఎల్లారెడ్డి సమితిశాఖ ఉపాధ్యాయ సంఘం

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 7

రాష్ట్ర ఉపాధ్యాయసంఘం, ఎల్లారెడ్డి సమితిశాఖ సర్వసభ్య సమావేశం శ్రీ కె బాలాయపల్లెరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ అనంతరాములు పర్యవేక్షకుడుగావ్యవహరించారు.

కార్యదర్శి శ్రీ ఎన్ వెంకటయ్య ఆర్థిక కార్యదర్శి శ్రీ బి. మల్లయ్య తమ నివేదికలు చదివారు

జిల్లాకు మేనేజరు శ్రీ వి వెంకటరావు అధ్యక్షతన ఈక్రిందివారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకున్నారు

అధ్యక్షుడు; శ్రీ మహ్మద్ అల్తాఫర్ రహమాన్, ఉపాధ్యక్షుడు: శ్రీ డి. బాగయ్య కార్యదర్శి; శ్రీ ఎన్ వెంకటయ్య, సంయుక్త కార్యదర్శి; శ్రీ వి. పాండురంగం, ఆర్థిక కార్యదర్శి; శ్రీ వి. వర్వయ్య.

ఆర్థిక సంమనస్యులు: శ్రీమతి బి. పద్మ శ్రీ మాజిక్యరావు.

ఎన్. రామచంద్రారెడ్డి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

తెలంగాణా యునైటెడ్ వర్కర్స్ నాయకులు శ్రీ నూకల రామచంద్రారెడ్డికి ఈ నెల 8వ తేదీనుండి 10వ తేదీవరకు వరంగల్‌లో పర్యటిస్తారు. 11వ తేదీన మహబూబాబాద్, 12వ తేదీన ఖమ్మం. 14వ తేదీన మెదక్ సందర్శిస్తారు

16, 17తేదీలలోకరీంనగర్ జిల్లాలలోనూ 18నుండి 20వ తేదీవరకు ఆదిలాబాద్ జిల్లాలోనూ, 21 నుండి 22వరకు నిజామాబాద్ జిల్లాలోనూ పర్యటిస్తారు

జస్టిస్ లక్ష్మయ్యకు పర్మనెంట్ జడ్జి పదవి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (పిటిఐ)

రాష్ట్రహైకోర్టులో అదనపు జడ్జిగా పని చేస్తున్న జస్టిస్‌తోటలక్ష్మయ్యనుప్రభుత్వం ఆయన పదవీ కాలం ప్రారంభమైననాటి నుండి పర్మనెంట్ జడ్జిగా ఉండేట్లు నియమిస్తూ ఉత్తర్వు జారీచేసింది.

కీనరిగుట్లలో మహాశివరాత్రి ఉత్సవాలు

మేడ్చల్, ఫిబ్రవరి 7

హైదరాబాద్‌జిలా మేడ్చల్ తాలూకా కీనరిగుట్ల గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రిఉత్సవాలు ఈ నెల 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు నాలుగురోజులపాటు జరుగుతాయి

ఈ జాతర సందర్భంగా మేడ్చల్, హయాత్‌నగర్ తువనగిరి పంచాయతీ సమితుల అధ్వర్యాన "గాంధీజీ ప్రదర్శన" జరుగుతుంది ఈ ప్రదర్శనలో సమితి ప్రాంతాలలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి ప్రదర్శిస్తారు.

పశు ప్రదర్శన అటలపోటీలు పలిలం ప్రదర్శనలు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు

ఉత్సవ కార్యక్రమాలలో పాలొనేవారికి యాత్రికులకు వసతులు, విద్యుచ్ఛక్తి, మంచినీటి వసతులు, అతిథి గృహాలు మొదలైన అవసర వసతులు ఏర్పాటు చేస్తారు.

జాతరరోజులలో సికిందరాబాద్, ఘట్‌కేసర్, అమ్మగూడ నుండి ఆర్ టి. సి. వారు గుట్టపైవరకు ప్రత్యేక బస్సులు నడుపుతారని మేడ్చల్ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. వీరారెడ్డి ప్రకటించారు

గ్రంథ ప్రచురణల పరిశీలనకు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

దేశం మొత్తం మీద గ్రంథ ప్రచురణకు పుస్తకాల అమ్మకానికి సంబంధించిన అవసరాలను గురించి సమగ్రమైన పరిశీలన జరిపించేందుకూ, గ్రంథ ప్రచురణకు తగిన ప్రోత్సాహం కల్పించేందుకు వీలుగా సమన్వయ విధానం ఏర్పాటు చేసేందుకూగాను గ్రంథ ప్రచురణాభివృద్ధివ్యవహారాల జాతీయ మండలి ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించింది. కేంద్ర విద్యా, యువజన సేవా వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ టి.వి సింగ్ అధ్యక్షత 29న ఢిల్లీలో జరిగిన ఈ మండలి 9వ సమావేశంలో ఈ విషయం సంబంధించి నిర్ణయం తీసుకొన్నారు.

కొత్తగూడెం తాలూకా విద్యార్థి ఐక్య సంఘటన

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, ఫిబ్రవరి 7

కొత్తగూడెం తాలూకాకు చెందిన విద్యార్థుల సమావేశం యిటీవల స్థానిక ఉన్నత పరిషత్ జాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగినది. దాదాపు 20 హైస్కూళ్ళకు చెందిన విద్యార్థి ప్రతినిధులు ఈ సమావేశమునకు హాజరయ్యారు.

విద్యార్థి నాయకుడు శ్రీ వి శాంతిరాం అధ్యక్షత వహించారు అర్థాంతరి ఎన్నికలలో లోక్‌సభకు పోటీ చేస్తున్న తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థికి తమ మద్దతును ఎకటిస్తూ, ప్రజాసమితి అభ్యర్థి విజయావకాశాలకి కృషి సలుపుటకుగాను సమావేశం తీర్మానించినది

కొత్తగూడెం తాలూకా విద్యార్థి ఐక్య సంఘటనకు దిగువకార్య వర్గం ఎన్నుకయారు.

అధ్యక్షులు: వి శాంతిరాం; ఉపాధ్యక్షులు: మంగవతి; డి. లక్ష్మీరాజ్యం; ఆర్. కె మోహనరావు; యస్. శాస్త్రిరావు; డి నాగభూషణరావు; వదానకార్యదర్శి: యం. వంకటయ్య; చీఫ్‌ఆర్గనైజరు: జి. శ్రీరాములు; సంయుక్త కార్యదర్శులు: వి రాజయ్య; బి పరిశుదరాములు; డి. అప్పారావు; టి మల్లేశ్వరరావు; కె కోటేశ్వరరావు; కె యస్. ప్రసాద్.

మల్లారెడ్డిపేట యువజన మండలి

కరీంనగర్ ఫిబ్రవరి 7

సిరిసిల్ల తాలూకా మల్లారెడ్డిపేటలో శ్రీ నవకోటి నరసింహారావు అధ్యక్షతన యువజనమండలి ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ క్రిందివారు నూతనకార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు. శ్రీ వి జయప్రకాశ్‌రావు, ఉపాధ్యక్షుడు: శ్రీ వి లక్ష్మయ్య కార్యదర్శి; శ్రీ బి సుధాకర్‌రెడ్డి సహాయకార్యదర్శి. శ్రీ డి. బాలయ్య, ఆర్గనైజర్: శ్రీ సి. సూర్యనారాయణరావు, కోశాధికారి: శ్రీ బి బాలయ్య, గ్రంథాలయకార్యదర్శి: శ్రీ ఎస్. బాలయ్య

సభ్యులు: శ్రీయుతులు ఎమ్.ఇయంతం. దుబ్బయ్య, రామచంద్రరావు, పి.మల్లయ్య

అమ్మకం

ఒక అధునిక పెద్ద బంగళా మూడు పడక గదులు స్నానాల గదులు, భోజనశాల, డ్రాయింగ్‌రూం (కిందిభాగములో మరియు రెండు పడక గదులు, స్నానాల గదులు (పైభాగంలో)-సర్వెంట్స్‌క్వార్టర్లు మరియు గెరాజి 2000 చ గ. కాంపౌండు నెం 16-424. మాసాబ్‌ట్యాంకు కంటి అస్పత్రికి వెళ్ళేరోడ్డులో బ్రిడ్జిదాటాక, కుడివైపున నార్లవ బంగళా
ఫోన్: 32909

అర్-4856

ఉదయం 11-30 గం. ఆట
8 నుండి 11 ఫిబ్రవరి 1971 వరకు

Prabhat

"సంగీత లక్ష్మి"

ఎన్ టి. రామారావు. జమున. ఎస్ వి. రంగారావు. నూర్యకాంతం. రమణారెడ్డి. ఎల్ విజయలక్ష్మి నాగభూషణం

1.2 లక్ష 3 రూపాయలు మాత్రమే

సులభమైన వాయిదాలలో
రేడియోలు, ట్రాన్సిస్టర్లు, పంకాలు, బాటిలు, స్టీల్‌ఫర్నిచర్, స్టెయిన్‌లెస్‌స్టీల్ డిన్నర్‌సెట్, సైకిల్స్, సూయింగ్ మిషన్లు సోపా-కమ్‌బెడ్, ప్రెషర్ కుక్కర్లు మొదలగు విలువైన వస్తువులు పొందుటకు 1, 2, 8, రూపాయల పెట్టుబడి పెట్టండి.
లేదా మీకు నచ్చే ఏ ఇతర వస్తువు
జాబితాలో చేరుటకు ఆఖరు
తేదీ. 12-2-71
ముఖ్య ప్రకటన
ఇంత వరకు వాయిదాల పైకం చెల్లించని సభ్యులు 12-2-71
తేదీలోపు చెల్లించవలెను
జిల్లాల సభ్యులు తమ మనియార్డర్లతో పాటు స్కీము నెం: బార్డు నెం; మరియు గ్రూపు నెం కూడా తెల్పవలెను.
సంప్రదించండి: పి. పి 35401
శాంతి ఎంటర్ ప్రైజెస్ స్కీమ్స్
గవ్నమెంట్ రిజిస్టర్డు నెం. 809
గాంధీ విగ్రహంవద్ద నారాయణగూడ
యూనివర్సిటీరోడ్
హైదరాబాద్-29 ఆం. ప్ర
SHANTI PUBLICITY
(R-4851)

నేడే రాత్రి 9-30 గం.
విలన్ శ్రీ రాజనాలను తెలుగు నాటకంలో ప్రత్యక్షంగా సందర్శించడానికి ప్రేక్షకులు ఆనందాతిశయంగా తరలి రానున్నారు.
వివరమంగా ఇంట నగరాలలో సినీతారల సందర్శనకు మరొకసారి చూడగల అవకాశం
శ్రీనివాస నాట్య మండలి సమర్పించు
"పద్మశ్రీ"
శ్రీ రాజనాల వారి బృందం
గుజరాతి సేవామండల్ రాష్ట్రవిశేషోద్ధ, ఆర్యసమాజ్ భవనంఎదుట సికింద్రాబాదు-3
ప్రవేశమునకు రేట్లు: రూ. 20/-, 10/-, 5/-. 3/-
టికెట్లు అటల సమయములో గుజరాతి సేవామండల్ సికింద్రాబాదులో లభిస్తాయి
అడ్వాన్స్ బుకింగ్ దిగువబోట్ల ఉంటుంది:- దానయ్య పాన్‌షాపు (హైదరాబాదు సూపర్‌బజారు ఎదుట); హోటల్ వ్యాజ్య, చిక్కడపల్లి, తాజ్‌మహల్ హోటల్. ఆనంద భవన్ సికింద్రాబాద్, చంద్రయ్య పాన్ షాప్ బస్ స్టాండు దిమలగిరి బజారు.
(H.A.)

భారత తంతి తపాలాశాఖ
ఆంధ్రా సర్కిల్
టెలికామ్, అకౌంట్స్ కేడర్‌లో టైమ్‌స్కేల్ క్లర్క్‌గా నియమించబడుటకు దరఖాస్తులు కోరబడుతున్నవి వేతనము రూ 110-4-150-5-175-ఇబి-6-205 ఇబి-7-240 మరియు కేంద్రప్రభుత్వోద్యోగులకుగల అలవెన్సులు.
1. మొత్తం ఖాళీలు 8 వీటిలో ఒకటి షెడ్యూలు జాతులకు కేటాయించబడినది. మిగతా రెండు కేటాయింపులేనివి
2. ఆంధ్రా సర్కిల్‌లోని ఇంజనీరింగ్ డివిజనులలో అభ్యర్థులను ఎచ్చటికైనను బదిలీ చేయవచ్చును.
4. వయస్సు: 1 జులై 1970 తేదీనాటికి 18 సం. తక్కువగానీ, 28 సం.లు హెచ్చుగానీ ఉండరాదు గరిష్ఠవయో పరిమితి షెడ్యూలు జాతులు/వర్గాలు, ఎక్స్ సర్వీస్‌మెన్, వలస వచ్చిన స్వర్గీజాతులు మరియు దరఖాస్తు ఫారములో వివరించబడిన మరికొన్ని వర్గాల అభ్యర్థులకు మినహాయించబడును.
5. విద్యార్హతలు: ఎట్టి రాష్ట్ర ప్రభుత్వ బోర్డుగానీ. లేక యూనివర్సిటిగాని నిర్వహించిన మెట్రిక్యులేషన్ పరీక్ష లేక దానికి సమాన అర్హతగానీ కలిగియుండవలెను. ఎస్ ఎస్ సిలో ఉత్తీర్ణులైనవారు కూడా అర్హులు కాని హైయ్యర్ సెకండరీ మల్టీపర్పస్ స్కూల్స్‌లో 11వ. తరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులు కాజాలరు పరీక్షల మార్కుల శాతమును. ఉన్నత తరగతులకు అర్హత గల కోర్సుల మార్కులను స్పోర్ట్స్ అర్హతలను బట్టి నియామకము జరుగుతుంది
6 అభ్యర్థులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు నియమితులయిన అభ్యర్థులకు మాత్రమే వలితములు తెల్పబడును.
7. దరఖాస్తుఫారముల డి పి వో మరియు ఆంధ్రా సర్కిల్‌లోని అన్ని హెడ్ పోస్టాఫీసులలో 2-8-1971 వరకు ఉచితముగా పొందవచ్చును పోస్టు ద్వారా అవి పంపబడవు
8 పూర్తిచేయబడిన దరఖాస్తు ఫారములు, అవసరమైన ప్రతులతోపాటు నేరుగా లేక సమీపమున గల ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజి ద్వారా లేదా ప్రభుత్వోద్యోగులైన పక్షంలో తమ కార్యాలయాధిపతుల ద్వారా మా కార్యాలయానికి 6-3-1971 తేదీలోగా అందజేయవలెను దరఖాస్తులు పోస్టల్ స్కేల్ సిలో దాఖలుచేసినవి లేక చేతి వ్రాతవి కూడా స్వీకరించబడును అవసరమైన ప్రతులు దరఖాస్తుతో పాటు పంపకుండా విడిగా పంపిన పక్షంలో స్వీకరించబడవు. లోపములుగల మరియు నిర్ణీత తేదీ తరువాత అందిన దరఖాస్తులు కూడా తిరస్కరించబడును
9. గత రిక్రూట్‌మెంటులో గ్రూపువారీగా చివర అభ్యర్థి యొక్క మార్కులను అభిలాషగల అభ్యర్థుల కొరకు ఈ దిగువ తెల్పుచున్నాము.

అన్‌రిజర్వుడ్ గ్రూపులో చివరి అభ్యర్థి			76 8%
షెడ్యూలు జాతుల	"	"	72.8%
షెడ్యూలు వర్గాల	"	"	67.9%
ఎక్స్‌సర్వీస్‌మెన్	"	"	62 8%

పోస్టుమాస్టర్ జనరల్
ఆంధ్రా సర్కిల్
హైదరాబాద్-1
davp 710 (707)/70.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజినీరింగ్ డిపార్టుమెంటు
చిట్ టెండరు నోటీసు (రికాల్)
నెం. 7535/డి.బి/డబ్ల్యు.ఎల్/70—23
ఈ దిగువ పేర్కొనబడిన పనికి ప్రఖ్యాత సంస్థలు నిర్ణీత తేదీలో సమ్మాన్నం 3 గం లోగా సీలుచేసిన టెండర్లను అందజేయవలసినదిగా సూపరింటెండింగ్ ఇంజినీర్, (పబ్లిక్ హెల్త్) వెస్టు సర్కిల్, 1-2-20; గగన్‌మహల్‌రోడ్డు, హైదరాబాదు-29గారు కోరుచున్నారు. టెండర్లను అదేరోజు సా 4 గం (భారత కాలమానం) హాజరగు టెండరుదార్ల సమక్షంలో విప్పుతారు.

| క్రమ సంఖ్య | పని వివరము | కంట్రాక్టు పద్ధతి | ధరావతు రూ. | పని పూర్తి చేయు వ్యవధి | సేల్సుటాక్సుతోకలిపి ప్రతిపనికు టెండరు డాక్యుమెంటు ధర రూ. | టెండరుడాక్యుమెంట్లు ఈ తేదీ నుండి విక్రయించబడును. | టెండరు డాక్యుమెంట్ల సరఫరాకోస

నేడే గొప్ప ప్రారంభం

కామత్ హోటల్

(పూర్తిగా ఎయిర్‌కండిషన్ చేయబడినది)
పూర్వపు అమెరికన్ కల్చరల్ సెంటరీ వద్ద
సెక్రెటేరియట్ రోడ్; సైఫాబాదు, హైద్రాబాదు

మీకు రుచికరమైన శాఖాహారములను,
వ్యక్తిగతమైన సేవలను అందించగలదు.

(ALLIED)

భారత దేశంలోని సుప్రసిద్ధ మిల్లుల
ప్రసిద్ధ రకములు

సూటింగులు * షర్టింగులు * బుష్‌షర్టింగులు
మోడెల్లా * రేమాండ్
దినేష్ * డిగ్‌జామ్
గ్వాలియర్ * డి. సి. ఎం.

TEREX Shopping Centre

ఆబిడ్‌రోడ్, హైదరాబాదు
ఫోన్: 53092

పాక్ విధ్వంసక చర్యలపై కాకతీయ యువజనసంఘం విమర్శ

వరంగల్ ఫిబ్రవరి 7

భారతవిమానాన్ని లాహోర్‌కు మళ్ళించి, బాత్చెవేయడంతో ప్రత్యేక సంబంధం కల పాకిస్తాన్ కవ్వింపు చర్యలు, ఘాతుక కృత్యాలపట్ల వరంగల్‌లోని కాకతీయ యువజన సంఘం తీవ్ర నిరసనను తెలియజేసింది

నాగరికత కలిగిన ఏ దేశంకూడా ఇలాంటి విధ్వంసక చర్యలకు పాల్పడదని ఈ విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విఘాతం కలిగించడమే కాకుండా శాంతియుతంగాఉన్న భారతీయులను రెచ్చగొట్టినదని సంఘాధ్యక్షుడు ఎం. యాదగిరిరావు ఒక ప్రకటనలో విమర్శించారు.

చట్టవ్యతిరేక చర్యల నిరోధక ట్రిబ్యునల్

న్యూఢిల్లి ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

జమ్మూ-కాశ్మీర్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ సయ్యద్ ముర్తజాఫజలీని అధ్యక్షతగా నియమించిన చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసినట్టు అధికారికంగా ప్రకటించారు

ప్రభుత్వం తమపై గైకొన్న చర్యవల్ల కలిగిన కష్ట నష్టాలు గురించి నిందితులు తమ వాదాన్ని వివరించడానికిగాను ట్రిబ్యునల్‌ను నియమించాలని చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం నిర్దేశిస్తున్నది.

ఉత్తరవియత్నాం బాంబు దాడికి అమెరికన్ సైనికుని మరణం

లావోస్ సరిహద్దువెంట సేనల మోహరింపు

లావోస్‌సరిహద్దు దక్షిణ వియత్నాం ఫిబ్రవరి 7 (రాయిటర్)

దక్షిణ వియత్నాం ఉత్తర ప్రాంతంలో లావోస్ సరిహద్దు వంట అమెరికన్ సైన్యాలు ప్రారంభించిన నూతనదాడులలో మొట్టమొదటి సారిగా అమెరికన్ సైనికుడు మరణించాడు

సైగాన్ అనుయాయుల పక్షాన అమెరికన్ సైన్యాలు తటస్థలావోస్ సరిహద్దులో కమ్యూనిస్టుల ఏరివేతకు దాడులు ప్రారంభించాయి

గత శనివారంనాడు ఉత్తరవియత్నాం సైనికులు విసిరిన మోర్తారు బాంబు, సాయుధ దళానికి తాక ఒక అమెరికన్ సైనికుడు మరణించాడు, మరో ముగ్గురికి గాయాలు తగిలాయి

ఈచర్యకు "దేవీకానిన్-2" అని కోడ్ నామకరణం చేశారు. ఇరువైపుల సైన్యాలు ఎదురుపడ పోరాడుకున్న సంఘటనలేవీ తెలియరాలేదు దక్షిణ వియత్నాంలోని హాయువ్యమూలలో 4 వేల మంది అమెరికన్ సైన్యాలు 20 వేల మంది సైగాన్ సైకులు చర్యలకు దిగారు.

లావోస్ గుండా హోనోయి నిర్మించుకున్న గజిబిజిదారుల్లో నడకసాగించడానికి వీరు సర్వసన్నద్ధంగా ఉన్నారు అయితే సైగాన్ నుండి తుది ఆజ్ఞలకోసం దక్షిణ వియత్నాం సైనికులు నిరీక్షిస్తున్నట్లు తెలుస్తున్నది

అయితే సరిహద్దును దాటి వచ్చి దళాలు లావోస్ లోకి ప్రవేశించాయన్న మాటారాన్ని, దక్షిణ వియత్నాం సైన్యాలను అమెరికన్ హెలికాప్టర్లు చేరవేస్తున్నాయన్న వార్తను సైగాన్‌లో అమెరికా ప్రతినిధి ప్రభుత్వ ప్రతినిధి ఇరువురు వేరు వేరుగా ఖండించారు.

ప్రజాసమితి అభ్యర్థులకు రాష్ట్రీయ యాదవ విద్యార్థి సంఘం మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి 7

రానున్న అంతరాలు ఎన్నికలో ప్రజాసమితి అభ్యర్థులకు మద్దతును ప్రకటిస్తూ ఈ నెల 15న ఇక్కడ ఏర్పాటయినవివిధ కళాశాలల యాదవ విద్యార్థుల సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు

రాష్ట్రీయ యాదవ విద్యార్థి సంఘం ప్రతినిధి రవీంద్ర సంఘాధ్యక్షుడు శ్రీ కె సీతారాం యాదవ్ అధ్యక్షత వహించారు.

ఆల్లుని చేతిలో అత్తహత్య

హైదరాబాద్ ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ)

భద్రాచలం నివాసి జి సుబ్బారావు నతీవజ శ్రీమతి సావిత్రమ్మను ఆమె అల్లుడు గత సాయంత్రం కత్తితో పొడిచి చంపివేశాడని నేటి వేకువ జామున ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. శ్రీ సుబ్బారావు పత్రికా విలేకరి.

శ్రీసుబ్బారావును ఆయనతల్లినాగరత్నమ్మను కూడా సుబ్బారావు అల్లుడు కత్తితో పొడిచాడని తెలుస్తున్నది తీవ్రంగా గాయపడిన సుబ్బారావును హైదరాబాద్‌కు తీసుకొనివచ్చి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. భద్రాచలం పోలీసువారు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు నిందితుడు ఇంకాపోలీసులకు చిక్కలేదని తెలుస్తున్నది

హరేకృష్ణమెహతాబ్‌కు యంగ్‌టర్క్‌ల పోటీ

భువనేశ్వర్, ఫిబ్రవరి 7 (యు ఎన్ ఐ.)

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అనుయాయులైన కాంగ్రెస్ సోషలిస్టు యంగ్ టర్క్ట్ రేపటి నుండి నమావేశమై ఒరిస్సా విధాన సభలోని కొన్ని స్థానాలు ఒకటో రెండో పార్లమెంట్ స్థానాలకు అష్టసూత్ర కార్యక్రమంపై పోటీచేయాలని నిశ్చయించారు

భువనేశ్వర్‌లోని అధికారకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అజిత్ సేన్‌గుప్త అధ్యక్షతన జరిగిన సమావేశంలో "యంగ్ టర్క్"లు శ్రీమతి గాంధీ అనుయాయులుగానే ఉండనిర్ణయించుకున్నప్పటికీ డాక్టర్ హరేకృష్ణమెహతాబ్‌కు మాజీవిద్యామంత్రి శ్రీ బనమాలీపట్నాయక్‌కూ పోటీదారులను నిలబెట్టాలని నిశ్చయించుకున్నారు

శ్రీ హరేకృష్ణమెహతాబ్ శ్రీ బనమాలీ పట్నాయక్‌లు అధికార కాంగ్రెస్‌లో చేరడంద్వారా పార్టీలో అభివృద్ధినిరోధకులకు ప్రవేశం కలిగించినట్లయిందని ఈ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

బాలాసోర్‌లోని శ్రీ శ్యామ్‌సుందర్ మహాపాత్రకు కేంద్రపారాలోని శ్రీ పద్మన్న కిశోర్‌కూ కొరాపుట్‌లోని శ్రీ భాగీరథీ గోమంగోకూ తమ మద్దతు ప్రకటిస్తూ మరొక తీర్మానాన్నికూడా ఆమోదించారు.

అందరికీ ఉచితవిద్యలభింపజేయాలనీ, 16 సంవత్సరాలవయస్సుకు ఉద్యోగార్హత, 18 సంవత్సరాలకు ఓటింగ్ అర్హతలభింపజేయాలనీ, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాలుగా నిర్ణయించాలనీ, పారిశ్రామికకార్మికులకనీసవేతనం 2 వందల రూపాయలుగా నిర్ణయించాలనీ వారు తమ అష్టసూత్రకార్యక్రమంలో వివరించారు

మనదేశానికి పశ్చిమ జర్మనీ శాస్త్రీయ పరికరం బహుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (యు.ఎన్ ఐ)

విద్యుదయస్కాంత తరంగాలకు సంబంధించిన అపురూపమైన శాస్త్రీయ పరికరాన్ని పశ్చిమ జర్మనీ భారతదేశానికి బహూకరించగలదు.

తూర్పుజర్మనీ ప్రభుత్వ, విదేశ వ్యవహారాల మంత్రి హెల్-సిగ్నర్ నేడిక్కడ విలేకరులకు ఈ విషయాన్ని ప్రకటించారు. వారం రోజులపాటు భారతదేశంలో పర్యటించిన అనంతరం నేడు ఆయన స్వదేశానికి బయలుదేరారు

భారతదేశ ఆహ్వానంపై మనదేశంలో పర్యటించిన మొట్టమొదటి తూర్పుజర్మనీ మంత్రి ఈయనే తమ ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి తెలియజేసినట్లు సోవెల్లే ప్రకటించారు

ఉభయవేపాలమధ్య శాస్త్రీయ, సాంకేతిక సహకారం ఒప్పందంమీద గతవారం ఆయన సంతకంచేశారు. విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రాను పెట్రోలియం రసాయనశాఖ మంత్రి శ్రీ త్రిగుణ సేన్‌ను తమదేశానికి ఆహ్వానించినట్టుప్రకటించారు.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietor of The Deccan Chronicle Press. 36, Sarojini Devi Road. Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.R., Editor: Gosa Sastry.

సంస్కృత ప్రచారం ఆవశ్యకతపై జె. డి. శుక్లా వివరణ

అలహాబాద్, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

భారతదేశంలోనేకాక విదేశాలలోకూడా సంస్కృతభాషను ప్రచారం చేయవలసిన ఆవశ్యకత కలదని ప్రఖ్యాత సంస్కృత పండితులు జె. డి. శుక్లా పేర్కొన్నారు. ఇక్కడ జరుగుతున్న అర్థకుంభమేళా సందర్భంలో ప్రపంచ మూడవసంస్కృత మహాసభను ప్రారంభించుతూ శ్రీ శుక్లా సంస్కృతం కేవలం భారతదేశ భాష మాత్రమేకాదని ప్రపంచభాష అని అభిప్రాయపడినారు శ్రీ జె డి శుక్లా ఉత్తర ప్రదేశ్ రెవెన్యూ బోర్డు అధ్యక్షులు

సంస్కృత అన్ని ప్రాంతీయభాషలకు మూలమని ఉత్తరదక్షిణ ప్రాంతాలకు సంస్కృతం సంధానభాషకూడాకాగలదని దీనిని విస్తృతంగా ప్రచారం చేయడం జాతీయ ఆవశ్యకతఅని ఆయనఅన్నారు.

ఈమహాసభకు అమెరికా ఇరాక్ పాలస్తీనా నేపాల్ థాయిలాండ్ దేశాలనుండి పతినిధులు. గుజరాత్. ఢిల్లీ. జమ్మూ హైదరాబాద్ లక్నో. హరిద్వారం నుండి సంస్కృతపండితులు హాజరవుతున్నారు.

సంస్కృతాన్ని జాతీయభాషగా చేయాలని ప్రపంచ సంస్కృత మహాసభ నేడు ఒకతీర్మానాన్ని ఆమోదించింది

ప్రపంచంలోని పతిదేశాన్నిసంస్కృత భవనాన్ని లేక వేదభవనాన్ని ఏర్పాటు చేయమని భారత పభుత్వం కోరవలెనని కూడా ఈమహాసభ తీర్మానించింది

సంస్కృతాన్ని మెట్రిక్యులేషన్ పరీక్షా అన్ని విద్యాసంస్థలలో తప్పనిసరిగా నేర్చుకొనవలసిన అంశంగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వమూ చేయాలని, సంస్కృతాన్ని బోధించే ఉపాధ్యాయులకు తగిన వేతనాలన్ని ఇవ్వాలని ఈ మహాసభ కోరింది.

అంతర్జాతీయ సంస్కృత అకాడమీని ఏర్పాటుచేయాలనే ప్రతిపాదననుకూడా ఈ మహాసభ పరిశీలించింది

తస్కానియాలో భూకంపం వల్ల 16 మంది మృతి

తస్కానియా (ఇటలీ) ఫిబ్రవరి 7

రోమ్‌కు వాయవ్యంగా సూరుకిలోమీటర్ల దూరంలో తస్కానియా పట్టణం గతరాత్రి భూకంపానికిగురై కనీసం పదహారుమంది మరణించారని, వందమంది గాయపడినారని నేడు ప్రకటించారు.

దాదాపు వెయ్యి మంది కూలివడిన భవనాలశిథిలాల నుండి వజలనుకాపాడటంలో నిమగ్నులై ఉన్నారు ఇంకా మృతుల సంఖ్య పెరుగవచ్చనిభావిస్తున్నారు కొండచరియలు కూలివడడం వల్ల రోడ్డు మార్గాలకు అవరోధాలు ఏర్పడినవి

జూనియర్ కళాశాలల్లో నిర్బంధ వసూళ్ళ నిలుపుదలకు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (యు ఎన్.ఐ)

విద్యార్థులనుండి భవననిర్మాణనిధికి వర్షీచరుకొనుగోలు నిధికి బలవంతంగా వసూళ్ళు చెయ్యరాదని రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లందరికీ ఆదేశాలు జారీ చెయ్యవలసినదిగా తెలంగాణా జూనియర్ కళాశాలల ఉన్నత పాఠశాలల కేంద్ర కార్యాచరణసమితి ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ జి. నిరంజన్ నేడు జారీచేసిన ఒక పతికా ప్రకటనలో ప్రతి విద్యార్థినుండి భవన నిర్మాణం వర్షీచరు నిధికిగాను వంద రూపాయలు బలవంతంగా వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు.

ప్రభుత్వం రెండు టర్ముల ఫీజును మాత్రమే వసూలు చెయ్యాలని ఉత్తరువులు జారీ అయినప్పటికీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు సీనియర్ ఇంటర్మీడియేటు మొదటి సంవత్సరం విద్యార్థులవద్దమొత్తం మూడు టర్ముల ఫీజును వసూలు చేస్తున్నారని కూడా ఈ ప్రకటనలో ఆరోపించారు విద్యార్థులనుండి మూడు టర్ముల ఫీజును వసూలు చేసిన సందర్భాలలో ఒక టర్ము ఫీజును తిరిగి చెల్లించవలసినదిగా ప్రిన్సిపాళ్లను ఇంటర్మీడియేటు రెండవ సంవత్సరం మొదటి టర్ముఫీజు చెలించక మొదటి సంవత్సరంలో చెల్లించిన మూడవ టర్ముఫీజును మందర కట్టుకొనవలసిదిగా కోరాలని మూడు టర్ముల ఫీజు చెల్లించిన విద్యార్థులను శ్రీ నిరంజన్ కోరారు.

స్టూడెంట్స్ సెక్యులర్ సొసైటీ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7

విద్యార్థులలో సెక్యులరు సిద్ధాంతాలను ప్రచారం చేయడానికిగాను ఇటీవల గాంధీ భవనంలో జరిగిన ఒక సమావేశంతో "స్టూడెంట్స్ సెక్యులర్ సొసైటీ" అనే సంఘాన్ని ఏర్పాటు చేశారు

ఈసంఘానికిశ్రీజవారుద్దీన్ అధ్యక్షుడు, శ్రీ బి సత్యనారాయణ శ్రీ సయ్యద్ ఫసియుద్దీన్ జమాల్ ఉపాధ్యక్షుడు; శ్రీ దార్మహావీజ్ ప్రధానకార్యదర్శి; శ్రీఎమ్ ఎ బకీర్ కార్యదర్శి; శ్రీ హమీద్‌అలీ సంయుక్త కార్యదర్శి.

బలం ఆరోగ్యం పొందండి

ఆధునిక శాస్త్రీయవిద్యుత్పరికరముల సహాయముతోఉచిత చికిత్సచేయబడును ప్రఖ్యాతగాంచిన గుప్తరోగములస్పెషలిస్టుడాక్టర్ రాజా బలహీనతకు శక్తిహీనతకుశాస్త్రీయమైనచికిత్స చేయుదురుపెండ్లిముందు లేక తరువాత ఒకసారి సంప్రదించండి.

ముఖ్యమైనవ్యాధి నిదానము చేయుటకు 12 గంటల వ్యవధి అవసరము.

శ్రీలంక ప్రత్యేక సూచన:
శ్రీల కేసులను పరీక్ష చేయడానికి లేడీ డాక్టర్‌ను ప్రత్యేకంగా నియమించాము, వేళలు ఉదయము 8 నుండి 9-30 రాత్రి

రాజా డిస్పెన్సరీ
కాచిగూడ, స్టేషన్‌రోడ్;
ప్రకాశ్‌టాకీస్‌వద్ద, హైదరాబాద్-27

(Khan & Sons)

చిరునామా మార్పు

మెసర్స్ రాజేశ్వరీ ఎంటర్ ప్రైసెస్

7-2-206 ఘాస్‌మండి, సికింద్రాబాదు
వారు తమ కార్యాలయమును

హిల్ స్ట్రీట్, సికింద్రాబాదు
ఫోన్: 767688 మార్చారని

ఇందుమూలముగా అభిమానులకు మరియు యావన్మందికి తెలియచేయు చున్నారు

(ARTEX)



'నేను రోజూ ప్రొద్దున్నే కేల్పి ఫలహారము చేస్తాను'

అంటే శ్రేయమని మీకు తెలుస్తూనే ఉంది. వానికి రాగి, పొటాసియమ్, మేంగనీస్ మరియు అయోడిన్ కూడ లభిస్తాయి. విటామిన్ వానికి ప్రొద్దున్నే 8 ముఖ్యమైన ఖనిజములు మరియు 11 అత్యావశ్యకమైన విటమిన్లు లభిస్తాయి. అవన్నీ ఒకే ఒక విమ్‌గ్రాన్ బిళ్ళలో ఉంటాయి!
మంచి ఆరోగ్యము, శక్తి మరియు తగిన పెరుగుదలకు అవసరమైన అన్ని విటమిన్లు మరియు ఖనిజములను విమ్‌గ్రాన్ యిస్తుంది. ఉదాహరణకు, శ్రేయమ్ వాని ఎముకలను బలిష్టముగా ఉంచడములో సహకరిస్తుంది. విమ్‌గ్రాన్‌లో గల యితర విటమిన్లు మరియు ఖనిజములు బాగుగా రక్తము పట్టుటలో, ఆకలిని వృద్ధిచేయుటలో మరియు దేహముయొక్క రోగనిరోధక శక్తిని యిచ్చుటలో మరియు ఓపికను ఎక్కువ చేయుటలో ఉపయోగపడతాయి.

విమ్‌గ్రాన్®
మల్టిపుల్ విటమిన్స్-మినరల్స్ బిళ్ళలు
SQUIBB SARABHAI CHEMICALS

ఇప్పుడు గుండ్రని ఆకారపు

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తి వంతముగా ఉంచుతుంది

ఆకాశవాణి

మంగళవారం
9-2-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ(740 కిలో సై)
62-50 మీ (4800 కిలో సై)
ఉ: 6.25 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసై)
ఉ: 8-00 నుండి 9-30 వరకు
42-02 మీ (7140కిలో సై)
ఉ: 9-45 నుండి సా: 6-15 వరకు
62.50 మీ (4800 కిలో సై)
సా: 6-55 నుండి రా: 10-35 వరకు

ఉ: 6-00వందేమాతరం మంగళధ్వని 6-10భక్తి సంగీతం 6-40 మూకిముత్తావళి 6-50 స్తుతిమాల 7-00 తెలుగులోవార్తలు 7-10 చిత్రసీమ 7-30 బి ప్రమీల8-00 హిందీలోవార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 విజయవాడవలె 9-00 వాతావరణమాదవ. ప్రసారనమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 చిత్రసీమ 12-20 హిందీపాఠము 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడనుండిరిలే) 1-30 ఆంగ్లములోవార్తలు1-40 చిత్రసీమ1-50 తెలుగులోవార్తలు 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార నమాప్తి

సా: 5-30 కె. ఎమ్. డొమింగో, వయొలిన్ 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15ఉర్దూలో వార్తలు(హైదరాబాద్. కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయదారులకు వారా ప్రసారము 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 వ్యవసాయం గృహనిర్వహణ 7-30 బి. ప్రమీల 8-00 పరిచయ పత్రం 8-30 మెరుకోరినపాటలు 8-45 హిందీలో వార్తలు(కడ.పనిళాలపట్టణాలు మాత్రమే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 విజయవాడవలె 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మాదవ ప్రసార నమాప్తి

కడప

333.3 మీ (900 కిలో సై.)
సా: 5-55 నుండి రా: 10-35 వరకు
శనివారములు మాత్రము
సా: 5-55 నుండి రా: 11-05 వరకు

విశాఖపట్నం

322.6మీ (930 కిలోసై)
సా: 5-55 నుండి రా: 10-35 వరకు

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలో సై)

ఉ: 6-00 వందేమాతరం 6-10భక్తి సంగీత్ 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6 45 జె. ఎమ్. డొమింగో, వయొలిన్ 7-15 విద్యార్థులకు (ఉర్దూ) 7-45 చిత్రసీమ 8-15 స్వీయ కవిత 8-30 చిత్రపదేసి 9-00 ప్రసార నమాప్తి

మ: 2-00 జె ఎమ్. డొమింగో,వయొలిన్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 జె. ఎమ్. డొమింగ్, వయొలిన్ 2-30 శ్రీల కార్యక్రమము (హిందీ) 3-00 ప్రసార నమాప్తి

సా: 5-30 హిందూస్తానీ సంగీతం 6-00 కలబంద కార్యక్రమము 6-30 లలిత సంగీతం 6-45 చిత్రపట్ సే 7-30 కిడారంగ సమీక్ష 7-45 చిత్రసీమ8-15 దంత్ బొరు కాంసరు ప్రసంగం(హిందీ) 8-00 సుగం సంగీత్ 8-45 హిందీలో వార్తలు 9-00 చిత్రపట్ సే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన ప్రసార నమాప్తి.

విజయవాడ

(357. 1మి 840 కిలోసై)

ఉ: 6-00 వందేమాతరం, సుప్రభాతం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు6-45 మూకిముత్తావళి6-50 పొలం పనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 ఆయ విన్యాసం 7-30 వాద్యబృందం 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు) 8-00 హిందీలోవార్తలు 8-15 ఆంగ్లములోవార్తలు 8-30 కె. ఎల్లమందరాజు, వయొలిన్ 9-00 ప్రసార నమాప్తి

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 కె. ఎల్లమందరాజు, వయొలిన్ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 వనితవంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణమాదవ 2-01 విరామసంగీతం 2-30 ప్రసార నమాప్తి.

సా:5-30హైదరాబాద్‌వలె5-55స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములోవార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 పురాణకాలక్షేపం (రామాయణంనుండి) 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం6-30 కల్పలత 7-00 తెలుగులోవార్తలు 7-15 వంటసీమలు 7-45 యువవాణి 8-25 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 వాసా కృష్ణమూర్తి10-30 ఆంగ్లములోవార్తలు 10-35 జనగణమన ప్రసారనమాప్తి.

నిరాలా
ఆదాయకరమైనది

రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు బట్టలను పరిశుభ్రంచేసే శక్తిని అత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను తగరగ మెరిసేటట్టు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అతి సున్నితమైన సిల్కు, సింథెటిక్ వస్త్రాలతో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.
తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు